RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

కేటీఆర్‌పై పొంగులేటి అసహనం 2

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 60 | మార్చి 18 బుధవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| Nizamabad | Vol: 03 | Vol: 60 | March 18 Wednesday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |

## రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళ్తాం

**కేటీఆర్ విమర్శలకు మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్**



**హైదరాబాద్, మార్చి 17 జన సంఘర్షణ**
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, నిధుల సాధనే లక్ష్యంగా తాము ఢిల్లీ పర్యటనలు చేస్తున్నామని, దీనిపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ చేస్తున్న విమర్శలు అర్థరహితమని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఒక జాతీయ పార్టీ అని, రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రధానమంత్రిని, కేంద్ర మంత్రులను కలవడంలో తప్పేముందని ప్రశ్నించారు. గతంలో ప్రాంతీయ పార్టీగా ఉండి కూడా బీఆర్ఎస్ నేతలు ఎన్నిసార్లు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టారో అందరికీ తెలుసని, తాము మాత్రం ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి కాకుండా, రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్రంతో పోరాడుతున్నామని స్పష్టం చేశారు. మహిళా సాధికారత మరియు రుణాల విషయంలో కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలపై

➤ మిగతా 2వ పేజిలో..

## ఆ 'సిక్స్ ప్యాక్' ఫైల్ ఎక్కడ

### తీవ్ర విమర్శలు గుప్పించిన మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్ జన సంఘర్షణ**
తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల ప్రచార సమయంలో ఆరు గ్యారంటీల దస్త్రంపై ముఖ్యమంత్రి చేసిన మొదటి సంతకానికి ఇప్పుడు విలువ లేకుండా పోయిందని, ఆ 'సిక్స్ ప్యాక్' ఫైల్ ఎక్కడ మాయమైందో కనిపెట్టడానికి సిట్ ద్వారా విచారణ జరిపించాలని ఆయన ఎద్దేవా చేశారు. గత గవర్నర్ ప్రసంగాలకు, నేటి ప్రసంగాలకు పొంతన లేదని, ఐటీ ఉద్యోగుల సంఖ్య తగ్గిపోవడానికి కారణమైన ఐటీ సెక్రటరీని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి వెళ్లి రాష్ట్రం కోసం నిధులు తీసుకురావడం మానేసి, ఇక్కడి నిధులను అక్కడికి ఇచ్చి వస్తున్నారని ఆరోపించారు. ప్రపంచంలో 420 వరల్డ్ కప్ అంటూ ఒకటి నిర్వహిస్తే

➤ మిగతా 2వ పేజిలో..

## మళ్ళీ భగ్గుమన్న పసిడి ధరలు

**ఒక్కరోజే భారీగా పెరిగిన బంగారం, వెండి.. సామాన్యులకు షాక్!**



**న్యూఢిల్లీ/హైదరాబాద్, మార్చి 17 జన సంఘర్షణ :**
గత కొంతకాలంగా స్వల్ప తగ్గుదల కనిపిస్తున్న పసిడి ధరలు మంగళవారం ఒక్కసారిగా ఆకాశాన్ని తాకాయి. దేశవ్యాప్తంగా బులియన్ మార్కెట్‌లో మేలిమి బంగారం ధర సగటున రూ. 1,200 మేర పెరగగా, వెండి ధర కూడా వేలల్లో ఎగబాకింది. ధరలు దిగివచ్చినప్పుడు వందల్లో తగ్గుతూ, పెరిగే సమయంలో మాత్రం వేలల్లో పెరగడం గమనార్హం. తాజా పెరుగుదలతో

➤ మిగతా 2వ పేజిలో..

## దత్తత తీసుకున్నా ప్రసూతి సెలవులు తప్పనిసరి

**పితృత్వ సెలవులపై చట్టం చేయాలని కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశం**



**న్యూఢిల్లీ, మార్చి 17 జన సంఘర్షణ :**
ప్రసూతి సెలవుల మంజూరు విషయంలో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. పిల్లలను దత్తత తీసుకున్న తల్లులకు సెలవులు నిరాకరించడం సరికాదని స్పష్టం చేస్తూ, బిడ్డ వయసుతో సంబంధం లేకుండా దత్తత తీసుకున్న మహిళా ఉద్యోగులకు 12 వారాల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు పొందే అర్హత ఉంటుందని సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. ప్రస్తుత నిబంధనల ప్రకారం మూడు నెలల లోపు వయసున్న బిడ్డను దత్తత తీసుకుంటేనే సెలవులు ఇవ్వాలన్న నిబంధనను రాజ్యాంగ విరుద్ధమని కోర్టు కొట్టివేసింది. దత్తత ద్వారా కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవడం చట్టబద్ధమైన ప్రక్రియ అని, కన్నబిడ్డకు, దత్తత తీసుకున్న బిడ్డకు మధ్య వివక్ష చూపకూడదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ప్రసూతి సంరక్షణ అనేది మహిళల కనీస హక్కు అని, బిడ్డ వయసుతో నిమిత్తం లేకుండా తల్లికి ఆ సమయం కేటాయించాలని స్పష్టం చేసింది. ఈ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు పితృత్వ సెలవులపై కూడా కీలక వ్యాఖ్యలు చేసింది. పిల్లల పెంపకం అనేది కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదని, అందులో తండ్రికి కూడా సమాన భాగస్వామ్యం ఉంటుందని కోర్టు అభిప్రాయపడింది. మాతృత్వ సెలవుల తరహాలోనే తండ్రులకు కూడా వేతనంతో

➤ మిగతా 2వ పేజిలో..

## రైతులకు 'ఫార్మర్ కిట్ల' పంపిణీ

**మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు**



**హైదరాబాద్ జన సంఘర్షణ**
తెలంగాణ ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 61,125 మంది రైతులకు 'ఫార్మర్ కిట్ల' పంపిణీని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 'రైతు నేస్తం' 86వ ఎపిసోడ్ వేదికగా ఘనంగా ప్రారంభించారు. రసాయన ఎరువుల వల్ల కలిగే ఆరోగ్య అనర్థాలను అరికట్టి, మన పూర్వీకుల ప్రకృతి సాగు పద్ధతులను పునరుద్ధరించడమే ఈ పథకం ఉద్దేశమని, ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 489 క్లస్టర్లను గుర్తించి ఒక్కో క్లస్టర్‌కు ఇద్దరు కృషిసఖీలను నియమించి వారికి నెలకు రూ. 5000 గౌరవ

➤ మిగతా 2వ పేజిలో..

## అమానుష చర్యగా అభివర్ణించిన భారత్..

**కాబూల్ ఆస్పత్రిపై పాక్ దాడిని ఖండించిన ఇండియా.. అంతర్జాతీయ స్థాయిలో విమర్శలు**

**న్యూఢిల్లీ/కాబూల్, మార్చి 17 జన సంఘర్షణ :**
అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని వ్యసన విముక్తి కేంద్రంపై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిపై అంతర్జాతీయంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘోర కలికాలాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. ఇది అత్యంత పిరికిపంద మరియు అమానవీయ చర్య అని భారత విదేశాంగ శాఖ ఘాటుగా స్పందించింది. పవిత్ర రంజాన్ మాసంలో ఇలాంటి మారణహోమానికి పాల్పడటం దారుణమని విచారం వ్యక్తం చేసింది. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో, పాకిస్థాన్ తన అంతర్గత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే సరిహద్దుల ఆవల ఇలాంటి హింసాత్మక చర్యలకు పాల్పడుతోందని భారత్ మండిపడింది. ఈ దాడి అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, ప్రాంతీయ శాంతి భద్రతలకు ప్రత్యక్ష ముప్పు అని భారత్ పేర్కొంది. ఒక దారుణమైన మారణహోమాన్ని సైనిక ఆపరేషన్‌గా చిత్రీకరించేందుకు పాక్ ప్రయత్నిస్తోందని, ఈ నేరపూరిత చర్యకు పాల్పడిన వారిని అంతర్జాతీయ సమాజం

➤ మిగతా 2వ పేజిలో..

## అఫ్ఘానిస్థాన్‌లో పెను విషాదం

**కాబూల్ ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడులు.. 400 మంది మృతి?**



**కాబూల్, మార్చి 17 జన సంఘర్షణ :**
అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సోమవారం రాత్రి పాకిస్థాన్ వైమానిక దళం జరిపిన దాడుల్లో ఒక ప్రధాన వ్యసన విముక్తి కేంద్రం (డీ-అడిక్షన్ సెంటర్) ధ్వంసమైంది. ఈ ఘటనలో దాదాపు 400 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 250 మందికి పైగా తీవ్రంగా గాయపడినట్లు తాలిబన్ ప్రభుత్వం ప్రకటించింది. రాత్రి 9 గంటల సమయంలో జరిగిన ఈ వైమానిక దాడుల వల్ల ఆస్పత్రి భవనం మంటల్లో చిక్కుకుంది. మరణించిన వారిలో అత్యధికులు చికిత్స పొందుతున్న రోగులేనని అఫ్గాన్ ఆరోగ్య శాఖ ప్రతినిధి షరాఫత్ జమాన్ వెల్లడించారు. భవనం లోపల చిక్కుకున్న వారిని కాపాడేందుకు అగ్నిమాపక సిబ్బంది, రక్షణ దళాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. గత మూడు వారాలుగా పాకిస్థాన్ మరియు అఫ్గానిస్థాన్ మధ్య సరిహద్దు వివాదాలు

➤ మిగతా 2వ పేజిలో..

## రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళ్తాం

**మొదటిపేజీ తరువాయి..** మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మహిళలకు పావలా వడ్డీ రుణాలు కూడా సరిగా ఇవ్వలేదని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. మహిళలను హేళన చేస్తూ మాట్లాడటం కేటీఆర్ అహంకారానికి నిదర్శనమని, గోబెల్స్ ప్రచారంలో బీఆర్ఎస్ నేతలను మించిన వారు ప్రపంచంలోనే లేరని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వకపోతే ఈరోజు బీఆర్ఎస్ నేతలు ఎక్కడ ఉండేవారో ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. గవర్నర్ ప్రసంగంపై ప్రతిపక్షాల నుంచి నిర్మాణాత్మకమైన సలహాలు వస్తాయని ఆశించామని, కానీ కేటీఆర్ ఎవరో రాసిన స్క్రిప్ట్‌ను పట్టుకుని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారని శ్రీధర్ బాబు విమర్శించారు. పెట్టుబడులు, ఎంఓయూల (వీశీఖం) విషయంలో గవర్నర్ ప్రసంగంపై కేటీఆర్ చేస్తున్న ఆరోపణలు సత్యదూరమని కొట్టిపారేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికలతో పాటు పార్లమెంట్, మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రజలు బీఆర్ఎస్‌ను తిరస్కరించారని, ఆ పరాజయాన్ని జీర్ణించుకోలేకనే ఇలాంటి అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని మంత్రి దుయ్యబట్టారు. రాష్ట్ర అభివృద్ధి ఎజెండాగా తమ ప్రయాణం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## దత్తత తీసుకున్నా ప్రసూతి సెలవులు తప్పనిసరి

**మొదటిపేజీ తరువాయి..** పితృత్వ సెలవులు కల్పించేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. పిల్లల ఎదుగుదలలో తండ్రి పాత్రను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని, పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష తగ్గాలంటే ఇలాంటి సామాజిక మార్పులు అవసరమని న్యాయస్థానం పేర్కొంది. ప్రైవేట్ రంగంలోనూ పితృత్వ సెలవుల నిబంధనలను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు కేంద్రానికి సూచించింది. సోషల్ సెక్యూరిటీ కోడ్-2020లోని కొన్ని నిబంధనలను ప్రస్తావిస్తూ, తల్లిదండ్రుల మరియు పిల్లల అవసరాలకు అనుగుణంగా సెలవుల విధానాన్ని రూపొందించాలని కోరింది. కుటుంబ వ్యవస్థలో తండ్రి బాధ్యతను పెంపొందించడం ద్వారా మహిళా ఉద్యోగులపై భారం తగ్గుతుందని, ఇది ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని సుప్రీంకోర్టు తన తీర్పులో వెల్లడించింది.

# అఫ్ఘానిస్థాన్‌లో పెను విషాదం

**మొదటిపేజీ తరువాయి..** ముదిరి యుద్ధ వాతావరణం నెలకొంది. సరిహద్దుల్లో పాక్ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, వారి దాడుల్లో నలుగురు అఫ్ఘాన్ సైనికులు ప్రాణాలు కోల్పోయారని అధికారులు తెలిపారు. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలోనే కాబూల్‌పై వైమానిక దాడులు జరగడం కలకలం రేపుతోంది. తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తూ, ఇది అఫ్ఘాన్ సార్వభౌమాధికారాన్ని నేరుగా ఉల్లంఘించడమేనని మండిపడ్డారు. ఈ దాడులకు తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. మరోవైపు, అఫ్ఘాన్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను పాకిస్థాన్ ప్రభుత్వం పూర్తిగా తోసిపుచ్చింది. తాము ఎక్కడా ఆస్పత్రులను లక్ష్యంగా చేసుకోలేదని, కేవలం ఉగ్రవాద స్థావరాలు, ఆయుధ గిడ్డంగులపైనే కచ్చితమైన దాడులు నిర్వహించామని పాక్ సమాచార మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. పౌర ఆస్తులకు నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆస్పత్రి మంటల్లో కాలిపోతున్న దృశ్యాలు, శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికితీస్తున్న వీడియోలు వైరల్‌గా మారాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అమానుష చర్యగా అభివర్ణించిన భారత్..

**మొదటిపేజీ తరువాయి..** జవాబుదారీగా చేయాలని డిమాండ్ చేసింది. అఫ్ఘాన్ ప్రాదేశిక సమగ్రతకు భారత్ ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటుందని, ఈ విపత్కర సమయంలో ఆ దేశ ప్రజలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చింది. మరోవైపు, సోమవారం రాత్రి జరిగిన ఈ దాడిలో మృతుల సంఖ్య ఆందోళన కలిగిస్తోంది. డ్రగ్స్ నుంచి విముక్తి పొందేందుకు చికిత్స పొందుతున్న సుమారు 400 మంది రోగులు ఈ బాంబు దాడుల్లో ప్రాణాలు కోల్పోయినట్లు తాలిబన్ ప్రభుత్వం ధృవీకరించింది. భవనం పూర్తిగా ధ్వంసం కావడంతో శిథిలాల కింద ఇంకా అనేకమంది చిక్కుకుపోయి ఉండవచ్చని సమాచారం. ఈ దాడి అఫ్ఘాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించడమేనని తాలిబన్ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ హెచ్చరించారు. అయితే, తాము కేవలం ఉగ్రవాద స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నామని, పౌర ఆస్తులకు నష్టం కలిగించలేదని పాకిస్థాన్ వాదిస్తోంది. ఈ ఘటనతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరుకున్నాయి.

## ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో విజయం..

**మార్చ్ 17(జనసంఘర్షణ)**



కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలానికి చెందిన మొహమ్మద్ అక్సం డాన్ బాస్కో ఇంటర్నేషనల్ స్కూల్లో 5వ తరగతి చదువుతున్నాడు. 6వతరగతి నవోదయ ప్రవేశానికి అర్హత సాధించాడు. దీనితో పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# మళ్ళీ భగ్గుమన్న పసిడి ధరలు

**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 1,58,620లకు చేరుకోగా, నిన్నటి ముగింపు ధరతో పోలిస్తే ఇది రూ. 1,200 అదనంగా పెరిగింది. అదేవిధంగా, ఆభరణాల తయారీకి ఉపయోగించే 22 క్యారెట్ల బంగారం ధర కూడా రూ. 1,100 మేర పెరిగి రూ. 1,45,400 వద్ద కొనసాగుతోంది. వెండి ధర కూడా భాగ్యనగరంలో కిలోకు రూ. 4,000 పెరిగి ప్రస్తుతం రూ. 2.8 లక్షల మార్కును తాకింది. దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లోనూ ఇదే తరహా ధోరణి కనిపిస్తోంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,59,820గా నమోదు కాగా, 22 క్యారెట్ల బంగారం రూ. 1,46,500 వద్ద విక్రయించబడుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో మేలిమి బంగారం ధర రూ. 1,58,770 వద్ద ఉండగా, ముంబై, కోల్‌కతా మరియు బెంగళూరు నగరాల్లో 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ. 1,58,620 వద్ద స్థిరంగా ఉంది. వెండి విషయానికి వస్తే, చెన్నైలో కిలో వెండి ధర రూ. 2.8 లక్షలకు చేరుకోగా, ఇతర ప్రధాన నగరాల్లో రూ. 2.75 లక్షల వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న పరిణామాలు మరియు ముడి చమురు ధరల్లో మార్పుల ప్రభావంతోనే దేశీయంగా పసిడి ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ ఆకస్మిక పెరుగుదల కొనుగోలుదారులను, ముఖ్యంగా పెళ్లిళ్ల సీజన్ సమీపిస్తున్న తరుణంలో సామాన్య ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది.

# ఆ 'సిక్స్ ప్యాక్' ఫైల్ ఎక్కడ

**మొదటిపేజీ తరువాయి..** అందులో కాంగ్రెస్ పార్టీదే ప్రథమ స్థానమని, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన ప్రభుత్వానికి ఎందుకు ధన్యవాదాలు తెలపాలని ఆయన ప్రశ్నించారు. రైతులకు, నిరుద్యోగులకు, మహిళలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేదని, గ్యారంటీ కార్డులు కాస్తా బాకీ కార్డులుగా మారి ప్రజలను వెక్కిరిస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం కేవలం చారాణా పని చేసి బారాణా ప్రచారం చేసుకుంటోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల్లో దానకర్ణుడు అని చెప్పుకున్నా చేతల్లో మాత్రం కుంభకర్ణుడిలా నిద్రిస్తున్నారని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదని అసత్యాలు ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు. చివరగా మహిళా సంఘాలకు రూ. 57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యలను తప్పుబడుతూ, అందుకు సంబంధించిన జీవో చూపిస్తే ఇప్పుడే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ సవాల్ విసిరారు. మోసపూరిత హామీలతో కాలం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి విశ్వసనీయత లేదని, ప్రజల కళ్లల్లో మట్టి కొట్టే పద్ధతిని విడనాడాలని ఆయన స్పష్టం చేశారు.

# రైతులకు 'ఫార్మర్ కిట్ల' పంపిణీ

**మొదటిపేజీ తరువాయి..** వేతనం అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. దాదాపు రూ. 42 కోట్ల వ్యయంతో అమలవుతున్న ఈ పథకంలో భాగంగా రైతులకు శిక్షణతో పాటు జీవ ఉత్పాదక కేంద్రాల ఏర్పాటుకు లక్ష రూపాయల ప్రోత్సాహకం అందజేస్తున్నామని, అలాగే మార్చి 20 నుండి 22 వరకు నిర్వహించే 'రైతు మహోత్సవం'లో భాగంగా 22వ తేదీన నర్మెట్టలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా యాసంగి 'రైతు భరోసా' నిధులను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఫార్మర్ రిజిస్ట్రీ నమోదులో 110 శాతం సాధించి దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన తెలంగాణ, కేంద్రం నుండి రూ. 422.64 కోట్ల ప్రోత్సాహకాన్ని పొందిందని, రాబోయే రోజుల్లో ఆయిల్ పామ్ మరియు చిరుధాన్యాల సాగుపై రైతులు దృష్టి సారించి అధిక లాభాలు గడించాలని మంత్రి ఆకాంక్షించారు.

ఫిరాయింపులపై కెటిఆర్ ప్రస్తావన
తీర్పు చదవకుండా వ్యాఖ్యలు సరికాదన్న స్పీకర్
స్పీకర్‌ను తప్పుపడతారా అంటూ పొంగులేటి ఫైర్

హైదరాబాద్,మార్చి17(ఆర్ఎన్ఎ):పార్టీ ఫిరాయింపులపై అసెంబ్లీలో మాజీ మంత్రి కేటీఆర్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధ్య మాటల యుద్ధం సాగింది. ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్ పై స్పీకర్ తీర్పును కేటీఆర్ ప్రస్తావించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యే దానం కాంగ్రెస్ బీ ఫామ్ పై ఎంపీగా పోటీ చేశారని అన్నారు. దానం పార్టీ మారినట్లు ఆధారలు లేవని స్పీకర్ తీర్పు చెప్పడాన్ని తప్పుబట్టారు. అయితే కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించిన స్పీకర్.. కేటీఆర్ జడ్జిమెంట్ మొత్తం చదవకుండా మాట్లాడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. తనపై విమర్శలు చేసిన ప్రతీ సారి మీడియా ముందుకు వచ్చి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఉన్నత పదవిలో ఉన్న తనను అవమానించడం కరెక్ట్ కాదన్నారు. పార్టీ ఫిరాయింపులపై జడ్జిమెంట్ కాపీ పూర్తిగా చదివి మాట్లాడాలని కేటీఆర్ కు సూచించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. జడ్జి స్థానంలో ఉన్న స్పీకర్ నే ప్రశ్నించడం కరెక్ట్ కాదన్నారు. బీఆర్ఎస్ నిజాయితీగా ఉంటే ఎందుకు ఎన్నికల్లో ఓడిపోతుందని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ అని ఫైర్ అయ్యారు. అధికారంలో ఉన్నపుడు ఒకలా..ప్రతిపక్షంలో ఉన్నపుడు మరో విధంగా మాట్లాడటం కేటీఆర్ కే చెల్లుతుందన్నారు. కేటీఆర్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కూడా కౌంటర్ ఇచ్చారు. మీడియాతో మాట్లాడిన ఆయన.. పార్టీ ఫిరాయింపుల గురించి మీ నాన్నను అడగాలంటూ కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణలో కేసీఆర్ ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేసిన విధానాన్ని అడిగి తెలుసుకోవాలని సూచించారు.

## పంచాయతీ కార్యదర్శులతో ఎంపీఓ సమావేశం



**మార్చ్ 17( జనసంఘర్షణ)**
ఎంపీవో సూర్యకాంత్ నసుర్లాబాద్ మండల పరిధిలో గల గ్రామాల అభివృద్ధి పథకాల సమర్థత అమలు లక్ష్యంగా మంగళవారం పంచాయతీ సెక్రెటరీ లతో ఎంపీ ఓ సూర్యకాంత్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, పథకాలు వాటి అమలు స్థితిగతులు పన్నుల వసూళ్లు, శుభ్రత కార్యక్రమాల వంటి అంశాలపై 19 గ్రామాల పంచాయతీ సెక్రెటరీలతో సమీక్ష నిర్వహించారు ఎంపీ ఓ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజలకు సేవలు అందించడంలో పంచాయతీ సెక్రటరీలు కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేయాలని అన్నారు . అదేవిధంగా గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచడం త్రాగునీటి సరఫరా సక్రమంగా నిర్వహించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచిస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేలా కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఈ రోజున అఖిలభారత హనుమాన్ సేవా సమిత.

**మార్చ్ 17 (జనసంఘర్షణ)**



బాన్సువాడ విభాగం తరపున సబ్ కలెక్టర్ కార్యాలయం అధికారిని "ఏవో " గారిని కలవడం జరిగింది హనుమాన్ జయంతి రోజునరాష్ట్రవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది..ఇప్పటి మన రాష్ట్రంలో చిన్న చిన్న పండగలకె సెలవులు ఉండేటివి కానీ హనుమాన్ జయంతికి ఇప్పటివరకు ఏ ప్రభుత్వాలు సెలవు ప్రకటించలేదు కావున రాష్ట్ర ప్రభుత్వం మా అభ్యర్థనను గౌరవిస్తూ సెలవు ప్రకటించాలని కోరడమైనది.

## బోనాల్ ప్రభు స్వామి జాతరలో కుస్తీ పోటీలు..



**లింగంపేట్: మార్చ్ 17 (జనసంఘర్షణ)**
లింగంపేట్ మండలం బోనాల్ గ్రామంలోని ప్రభు స్వామి జాతరలో బాగంగా చివరి రోజు గ్రామస్థుల ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం ఆనవాయితీ ప్రకారం కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ కుస్తీ పోటీలు రసవత్తరంగా సాగాయి. ఒకరి కొకరు పోటాపోటీగా నువ్వా నేనా అన్న ట్లుగా మల్లయోధులు కుస్తీ పోటీల్లో తలపడ్డారు. కుస్తీ పోటీల్లో తలపడేందు కు మహారాష్ట్ర, నాందేడ్ నుండి మల్లయోధులు తరలివచ్చారు. కొబ్బరి కాయ కుస్తీ నుంచి రూ.వెండి కడియం వరకు చివరి కుస్తీ పోటీ కొనసాగింది. ఈ కుస్తీ పోటీలను తిలకించ దానికి చుట్టు పక్కల గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మొదటి బహుమతి పైల్వాన్ ఐబ్యా మహారాష్ట్ర కు వెండి కడం సర్పంచ్ గంగ్రియా నాయక్, ఎస్సై దీపక్ కుమార్, మాజీ సర్పంచ్ సాయ గౌడ్, మాజీ ఎంపిటిసి గన్ను నాయక్, జాగృతి మండల అధ్యక్షుడు సాయిరాం, పరంధాములు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. వెండి కడియం జాగృతి జిల్లా అధ్యక్షులు ఎదురుగట్ల సంపత్ గౌడ్ అందజేసినట్లు నిర్వాహకులుతెలిపారు.

## కార్పొరేట్ల సంపద పెంపుకు కోట్లాదిమంది కార్మికుల గొంతుకు ఉరి బిగిస్తారా?

- నాలుగు లేబర్ కోడ్లపై అసెంబ్లీ తీర్మానం చేయాలి
- ఐఎఫ్‌టీయూ జాతీయ ఉపాధ్యక్షు లు బి.ప్రదీప్, రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్.

హైదరాబాద్ సిటీ / మార్చ్ 17 . (జనసంఘర్షణ )
ఏప్రిల్ ఒకటి నుండి దేశంలో నాలుగు లేబర్ కోడ్లను అమలుచేయాలని మోడీ ఆదేశాలు ఇవ్వడం కార్మిక వ్యతిరేకమైనదని, కార్పొరేట్ల సంపద పెంపుకోసం 145 కోట్ల దేశ ప్రజలకు,70 కోట్ల కార్మికుల గొంతుకు ఉరితాడు బిగించడానికి సిద్ధంకావడం దుర్మార్గమైనదని అన్నారు. నాలుగు లేబర్ కోడ్లను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయబోమనిరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మాణం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) జాతీయ ఉపాధ్యక్షు లు బి.ప్రదీప్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. యావత్తు కార్మికవర్గం లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ సార్వత్రిక సమ్మెలను నిర్వహించి తమ వ్యతిరేకతను తెలియజేసినప్పటికీ మోడీ ప్రభుత్వం కార్మిక ప్రయోజనాలకన్నా అంబానీ, అదాని లాంటి పిడికెడు మంది కార్పొరేట్ల సంపదల ను కట్టబెట్టటమే లక్ష్యంగా చేసుకొని నాలుగు లేబర్ కోడలను అమలు చేయటానికి పూనుకోవడం సిగ్గుచేటన్నారు. ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపుమేరకు ఈరోజు ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ కార్యాలయం వద్ద ఐఎఫ్టియు ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ రంగారెడ్డి మేడ్చల్ జిల్లాల అధ్యక్షురాలు అరుణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బి.ప్రదీప్, ఎం.శ్రీనివాస్ ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో కార్మిక సమ్మె పోరాటాలు, త్యాగాల ద్వారా సాధించుకొని అనుభవిస్తున్న 29 కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం రద్దుచేసిందని దీని స్థానంలో తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మిక వర్గ ప్రయోజనాలకు ఎంత మాత్రం ఉపయోగపడవని, కార్మిక వర్గ మనుగడకు, హక్కులకు సౌకర్యాలకు సమాధి చేసే ఉద్దేశంతోనే లేబర్ కోడ్లు ఉన్నాయని అన్నారు. వలస కాలం నాటి కార్మిక చట్టాలు అయినందున వాటిని రద్దు చేస్తున్నట్లు కార్మిక చట్టాలను నవీనీకరణ చేస్తున్నట్లు మోడీ అనుచరబృందం ప్రచారం చేసుకుంటుందని వాస్తవానికి రద్దుచేసిన 29 కార్మిక చట్టాలలో కేవలం నాలుగే చట్టాలు 1947 ముందు చేయబడినవని మిగిలిన చట్టాలన్నీ 47తర్వాత భారత పార్లమెంటులలో చర్చించబడి చేసిన చట్టాలని వారు గుర్తు చేశారు.లేబర్ కోడ్లో యూనియన్ పెట్టుకొని హక్కును నిర్మూలించేందుకు, కనీస వేతనాలు లేకుండా చేసేందుకు,సమ్మెకు లేకుండా చేసేందుకు,కార్మిక వర్గానికి రక్షణ లేకుండా చేసేందుకు, ఎనిమిది గంటల పనిని 14 గంటలు మార్చేందుకు మహిళలతో అర్ధరాత్రి పనులు చేయించేందుకు,పరిశ్రమల్లో కార్మికుల భద్రత రక్షణ కనీస మాత్రం కూడా అమలు చేయకుండా ఉండేందుకు, కార్మిక శాఖ అధికారులను ఉత్సవ విగ్రహాలుగా మార్చేందుకు లేబర్ కోడ్లు రూపొందించి ఉన్నారని వారు తెలిపారు. కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల లేబర్ కోడ్లను రద్దు చేయాలని వారి డిమాండ్ చేశారు. బిజెపి యేతర రాష్ట్రాలు తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాలు తమ రాష్ట్రంలో నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయబోమని ప్రకటించాయని అసెంబ్లీలలో తీర్మానాలు చేశారని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అసెంబ్లీలో తీర్మానం చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రాష్ట్రంలో అమలు చేయవద్దని వారి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ రంగారెడ్డి, మేడ్చల్జిల్లాల ప్రధాన కార్యదర్శి జి.అనురాధ, పి.శివ బాబు,సత్య నారాయణ, శ్రీశైలం, కుమార్, మణెమ్మ, పద్మ, ఇంద్రన్న, మంగళ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రోడ్డు 44 పై తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో సేవ్ లైవ్ ఫౌండేషన్ 10 బ్రీత్ ఎనలైజర్స్ పంపిణి

- పోలీస్ కమిషనర్ వెల్లడి

నిజామాబాద్ సిటీ. మార్చ్ 17 . ( జన సంఘర్షణ )
నిజామాబాద్ జిల్లాలో జాతీయ రహదారి 44పై పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు, వెర్టీస్ ఫౌండేషన్ సహకారంతో, ఢిల్లీకి చెందిన సేవ్ లైవ్ ఫౌండేషన్ ( సేవ్ లైఫ్ ఫౌండేషన్ ) సహాయంతో నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, 10 బ్రీత్ ఎనలైజర్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, రహదారి భద్రతను పటిష్టం చేయడం జరుగుతుంది అని, జాతీయ రహదారి 44లో హైదరాబాద్-నిజామాబాద్ మధ్య గల ఎన్‌హెచ్-44 రహదారిపై ప్రమాదాల నివారణకు ఈ ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తోంది అన్నారు. ఇట్టి బ్రీత్ ఎనలైజర్స్ ద్వారా వాహనాదారును తనిఖీలు నిర్వహించడం వలన రోడ్డు ప్రమాదాల సంఖ్యను నివారించవచ్చుని, రహదారులపై మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ సందర్భంగా అదనపు డీసీపీ ( అడ్మిన్ ) జి. బస్వారెడ్డి, సేవ్ లైఫ్ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ నూర్ కేతర్పాల్, ఈ-డార్ మేనేజర్ వర్ష, ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, ట్రాఫిక్ సిఐ శ్రీ ప్రసాద్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ట్రాఫిక్ విభాగం వినోద్ తదితరులు పాల్గొనడం జరిగింది.




## బయ్యారంలో రియల్టర్లు మోసం బట్టబయలు?

- విద్యుత్ అధికారులను తప్పుదోవ పట్టించిన భూ దందా
- బయ్యారంలో విద్యుత్ అధికారులను మోసం చేసిన రియల్టర్లు?

భద్రాద్రి కొత్తగూడెం ఇల్లెందు ప్రతినిధి :(జన సంఘర్షణ )
బయ్యారం మండలంలో రియల్ ఎస్టేట్ పేరుతో జరుగుతున్న అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. వ్యవసాయ భూమిని కమర్షియల్, రెసిడెన్షియల్ ప్లాట్లుగా మార్చి విక్రయిస్తూ, విద్యుత్ శాఖ అధికారులను తప్పుదోవ పట్టించిన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే, సర్వే నంబర్ 668లో గార్లపాటి చిట్టిబాబు పేరుతో ఉన్న సుమారు 35 గుంటల వ్యవసాయ భూమిని కొంతమంది రియల్టర్లు వెంచర్‌గా మార్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందులో రోడ్డు పక్కన 8 కమర్షియల్ ప్లాట్లు, సుమారు 15 రెసిడెన్షియల్ ప్లాట్లు రూపొందించి విక్రయించినట్లు సమాచారం. కమర్షియల్ గజాన్ని రూ.8000కు, రెసిడెన్షియల్ గజాన్ని రూ.4000కు అమ్మినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో రామస్వామి పుల్లారెడ్డి, ముల్కూరి వీరారెడ్డి, సూరం సుధాకర్ రెడ్డి, చల్లగండ్ల గోపయ్య, తిరుమల దేవిరెడ్డి తదితరులు కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే, అసలు భూమి వ్యవసాయ భూమి అయినప్పటికీ, వెంచర్ అభివృద్ధి కోసం కరెంట్ పోల్స్ అడ్డంగా ఉన్నాయని చూపిస్తూ వాటిని షిఫ్ట్ చేయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇందుకోసం భూమి వినియోగంపై తప్పుడు సమాచారం ఇచ్చి, అధికారులను మోసం చేసే ప్రయత్నం జరిగినట్లు తెలుస్తోంది. ప్రత్యేకంగా, షెడ్యూల్డ్ ఏరియాలో అమల్లో ఉన్న 1/70 చట్టం ప్రకారం గిరిజన ప్రాంతాల్లో భూమిని లేఅవుట్‌గా మార్చడం చట్ట విరుద్ధం. అయినప్పటికీ, అనుమతులు లేకుండా ఈ విధంగా ప్లాట్లు అభివృద్ధి చేయడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇక కరెంట్ పోల్స్ షిఫ్టింగ్‌కు అవసరమైన భూ యాజమాన్య పత్రాలు, పహాణి, 1-దీ రిజిస్టర్, సైట్ ఇన్‌స్పెక్షన్, అధికారిక అనుమతులు వంటి ప్రక్రియలను పాటించకపోయినా చర్యలు చేపడుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై సమాచార హక్కు చట్టం కింద ఇప్పటికే దరఖాస్తు చేయబడినట్లు సమాచారం. అప్లికేషన్ ఎవరు ఇచ్చారు, ఏ డాక్యుమెంట్లు సమర్పించారు, అనుమతులు ఎలా లభించాయి వంటి అంశాలు త్వరలో బయటపడే అవకాశం ఉంది.నిజాలు వెలుగులోకి వచ్చిన తర్వాత సంబంధిత రియల్టర్లు, అధికారులపై చట్టపరమైన చర్యలు తప్పవని స్థానికులు హెచ్చరిస్తున్నారు. అదే సమయంలో, ప్రజలు భూములు కొనుగోలు చేసే ముందు పూర్తి వివరాలు పరిశీలించుకోవాలని సూచిస్తున్నారు.




## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు..

బీర్కూరు: మార్చ్ 17 (జనసంఘర్షణ)
బీర్కూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో మంగళవారం ఉదయం డిప్యూటీ తాసిల్దార్ రవికుమార్‌కి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది
విషయం: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పరచడంలో విఫలమైనందున వాటిలో క్రింది వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు.అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలి. నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతి ప్రకటించాలి. రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.అర్హులైన పేదలకు వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలి. మహిళలకు 2500 ఇవ్వాలి, కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం వెంటనే ఇవ్వాలి అని బిజెపి మండలం అధ్యక్షులు నాగేళ్ళ సాయికిరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు హనుమాన్లు, బిజెపి సీనియర్ నాయకులు బీరుగొండ, సాయిబాబా, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మైత్రి.సాయిలు, బిజెపి నాయకులు పండరి , నాగేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.




## మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన సర్పంచ్..

రాజంపేట :మార్చ్ 17 (జనసంఘర్షణ)
రాజంపేట మండలంలోని సిద్దాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను గ్రామ సర్పంచ్ పూర్ణేశ్వర్ మంగళవారం తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనాన్ని పర్యవేక్షించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు .భోజనం రుచికరంగా ఉందని రోజు ఇలాగే ఉంటుందా ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సోమ, బుధ, శుక్రవారం నందు గుడ్లు పెట్టడం జరుగుతుందని శనివారం రాగి జావా అందిస్తున్నామని ఉపాధ్యాయులు తెలిపారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పాటించాలని మెను ప్రకారం భోజనాన్ని అందించాలని సూచించారు.



## జగిత్యాల కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామం

- బారాసలోకి చేరుతున్న జీవన్ రెడ్డి
- ఈనెల 25న ముహూర్తం
- అధిష్టానం సముచిత స్థానం ఇవ్వకపోవడంతో ఈ నిర్ణయం

జగిత్యాల జిల్లా, మార్చి 17. ( జనసంఘర్షణ )
ఒకటి కాదు రెండు కాదు 40 ఏళ్ల కాలం పాటు జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా జగిత్యాల పట్టణం అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పడానికి సిద్ధమయ్యారు. ఈ మేరకు ఆయన తన అనుచరులతో బారాసలోకి చేరుతున్నట్లు సమాచారం ఇవ్వడంతో, జగిత్యాల కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడం కాకుండా రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసి, ఎమ్మెల్సీగా విధులు నిర్వహించిన జీవన్ రెడ్డికి రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చిన తర్వాత జీవన్ రెడ్డికి పార్టీలో సమచిత స్థానం ఇవ్వకుండా, రెండేళ్ల క్రితం బారాస నుంచి వచ్చిన ఎమ్మెల్యే సంజయ్‌కు స్థానం కల్పిస్తున్నారని రెండేళ్లుగా అధిష్టానంతో జీవన్ రెడ్డి పోరాడుతూనే ఉన్నారు. ఈ మేరకు ఆయన కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్తున్నారు. ఈ విషయం తెలియగానే ఆయన అనుచరులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోకి వెళ్లి కాంగ్రెస్ ఫ్లెక్సీలను తొలగించిన జీవన్ రెడ్డి అనుచరులు. జీవన్ రెడ్డి ఈనెల 25న బారాసోలోకి చేరుతున్నట్లు సమాచారం.



## గ్రామీణ ప్రాంత మహిళలు అభివృద్ధి చెందినప్పుడే మహిళా సాధికారత సార్థకమవుతుంది

- ఉపకులపతి ఆచార్య టి. యాదగిరిరావు

నిజామాబాద్ : మార్చి 17 జన సంఘర్షణ
తెలంగాణ విశ్వవిద్యాలయ విమెన్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నేడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వర్సిటీ ఉపకులపతి ఆచార్య యాదగిరిరావు మాట్లాడుతూ మహిళా చైతన్యం గ్రామాల నుండి మొదలవ్వాలని అప్పుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని వారికి కుటుంబం, మహిళా సంఘాలు, ప్రభుత్వం చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎం యాదగిరి మాట్లాడుతూ స్త్రీ పురుషులు పరస్పర సహకారంతో ముందుకెళ్లినప్పుడే మంచి అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంటూ సమాజ అభివృద్ధికి మహిళ కీలకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విమెన్ సెల్ డైరెక్టర్ డాక్టర్ భ్రమరాంబిక, యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య రాంబాబు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఆరతి, న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసన్న రాణి, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఆర్థిక సహాయం అందజేసిన గ్రామ పెద్దలు..

బీర్కూరు మార్చ్ 17 ( జనసంఘర్షణ)
అన్నారం గ్రామంలో గుడిసె కాలిపోవడంతో కిష్టయ్యకు ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చిన పెద్ద మనుషులు జల్దా వర్ రమేష్ 5000 గ్రూపాయలు కవిత పండరి సర్పంచ్. 3000 రూపాయలు ఉపసర్పంచ్ 3000, ఔరాధ పరువుగోండ 2000, గుత్తి సతీష్ 1000 రూపాయలు, మజ్జిగ సాయిలు 500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.



జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం · తెలుగు దినపత్రిక
బుధవారం
18 మార్చి 2026

# వ్యవసాయ రంగాన్ని అధోగతి పాలు చేస్తున్న మోడీ విధానాలు

**❑ ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య తీవ్ర విమర్శలు**




భద్రాద్రి కొత్తగూడెం. ఇల్లెందు ప్రతినిధి మార్చి 17( జన సంఘర్షణ )

దేశంలో వ్యవసాయం, రైల్వే వంటి కీలక రంగాలను కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తోందని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య ఆరోపించారు.మంగళవారం గార్ల మండలం ముల్కనూరు గ్రామంలోని కామ్రేడ్ జడ మల్లయ్య నగర్‌లో నిర్వహించిన రైతు కూలీ సంఘం ఆరో మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి సంఘం మండల కార్యదర్శి మాలోతు మాన్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో పన్నెండేళ్లుగా అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం రైతాంగాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పి మూడు వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి దేశాన్ని సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. రైతులు దేశవ్యాప్తంగా పోరాటం చేయడంతో ఆ చట్టాలను వెనక్కి తీసుకున్న ప్రభుత్వం, ఇప్పుడు మళ్లీ అదే విధానాలను అమలు చేయడానికి ప్రయత్నించడం దురదృష్టకరమని అన్నారు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇస్తామని చెప్పినా అమలు చేయలేదని, ప్రస్తుతం మొక్కజొన్న, పత్తి, మిర్చి వంటి పంటల ధరలు తీవ్రంగా పడిపోవడం వల్ల రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.అంతర్జాతీయ అంశాలపై మాట్లాడుతూ, ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు దాడులు చేసిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రదర్శించలేదని, అంతర్జాతీయ న్యాయ సూత్రాలను పాటించడంలో విఫలమైందని విమర్శించారు. దేశంలో కార్మిక వర్గాన్ని దెబ్బతీసే విధంగా నాలుగు కార్మిక చట్టాలను తీసుకువచ్చారని, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ, రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్, మండల కార్యదర్శి సక్రు, జిల్లా నాయకులు మట్టపల్లి వీరభద్రం, గౌని మల్లేష్, ఇరి రవి, గోవింద, భద్రయ్య, ఐలమ్మ, నాదెండ్ల శ్రీనివాస్, బాబురావు, బజారు, ఎం.డి. షర్ఫుద్దీన్, జీ. రమణ, కే. యాదగిరి, ఈ. రాందాస్, పాక్ సోమ్మల్లు తదితరులు పాల్గొన్నారు.

## బూరుగుపల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చ్ 17( జన సంఘర్షణ )

బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామంలో పశువులను గాలికుంటు వ్యాధి నుండి రక్షించేందుకు ప్రత్యేక టీకా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని రైతులు, పశుపాలకుల పశువులకు వెటర్నరీ వైద్య డాక్టర్ ఆధ్వర్యంలో టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సౌమ్య మహేష్, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పశువుల్లో వ్యాపించే గాలికుంటు వ్యాధి నివారణ కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ పశువులకు ఉచితంగా టీకాలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా వెటర్నరీ వైద్యులు పశుపాలకులకు పశువుల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. పశువులకు సమయానికి టీకాలు వేయించడం ద్వారా వ్యాధుల నుండి రక్షణ కలుగుతుందని తెలిపారు. బూరుగుపల్లి గ్రామంలో నిర్వహించిన ఈ టీకా కార్యక్రమంలో పలు కుటుంబాలకు చెందిన పశువులకు టీకాలు వేసి వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు చర్యలు చేపట్టారు. గ్రామంలోని రైతులు, పశు పాలకులు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ తమ పశువులను శిబిరానికి తీసుకువచ్చి టీకాలు వేయించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సౌమ్య మహేష్ మాట్లాడుతూ గ్రామంలో పశుసంపదను కాపాడటం రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన పశుసంరక్షణ కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే పశువులకు తరచుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, వెటర్నరీ వైద్యుల సూచనలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, రైతులు, వెటర్నరీ వైద్యులు సతీష్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది రజిత పాల్గొన్నారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని గ్రామ ప్రజలు కోరారు.

## ప్రజా బాట కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ శాఖ ఏఈ




పోతంగల్ /మార్చు17/ (జన సంఘర్షణ)

పోతంగల్ మండల ఆపరేషన్ డివిజనల్ సబ్ డివిజనల్ బోధన్ రుద్రూర్, డివిజనల్ సెక్షన్ల ప్రకారం పొతంగల్, మండలంలో హంగార్గ ,విలేజ్ లోని ప్రజాపాట నిర్వహించిన ఆపరేషన్ విద్యుత్ ఏఈ రాజేశ్వర్ ఆధ్వర్యంలో హంగార్గా విలేజ్లో ప్రజా బాట ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ అధికారులు ఎల్ ఐ లైన్మెన్లు, మాజీ సర్పంచ్ గంగాధర్, సర్పంచ్ భాస్కర్, ఉప సర్పంచ్ గోపి, హంగర్గా గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## వర్సిటీ హాస్టల్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉపకులపతి



నిజామాబాద్: మార్చి 17 జన సంఘర్షణ

తెలంగాణ యూనివర్సిటీకి చెందిన హాస్టళ్లను వైస్ చాన్సలర్ ప్రొ. యాదగిరి రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టళ్లలో అందిస్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు. అంతేకాకుండా, స్వయంగా భోజనం చేసి పరిశీలించడం ద్వారా ఆహార నాణ్యతను ప్రత్యక్షంగా అంచనా వేశారు.విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేసిన వైస్ చాన్సలర్, హాస్టళ్లలో పరిశుభ్రతను మరింత మెరుగుపరచాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం నిరంతరం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. యూనివర్సిటీ విద్యార్థుల సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.ఈ తనిఖీలో రిజిస్ట్రార్ యాదగిరి చీఫ్ వార్డెన్ రవీందర్, వార్డెన్లు డా. గంగాకిషన్, కిరణ్ రాథోడ్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సంపత్, ప్రిన్సిపాల్ రాంబాబు పాల్గొన్నారు.

## సేవే పరమ ధర్మః

**గుంపెల్లగూడెంలో సేవా కార్యక్రమానికి విశేష స్పందనకు పిలుపు**



ఖమ్మం సింగరేణి ప్రతినిధి, మార్చి 17(జన సంఘర్షణ )

గుంపెల్లగూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి సహాయం అందించేందుకు ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ ప్రతినిధులు తెలిపారు. రేపు అనగా మార్చి 18, 2026న గ్రామ సర్పంచ్ కృష్ణ వేణి-వీరబాబు, ఉప సర్పంచ్ శంకర్ ఆధ్వర్యంలో, రిచ్ ఔట్ లైఫ్ సెంటర్ అనే సోషల్ ఎన్‌జీఓ సంస్థ సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టబడనుంది. ఈ సేవా కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, వార్డ్ సభ్యులు, ఆశ వర్కర్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఒక నిరుపేద కుటుంబానికి ఆశాకిరణంగా నిలిచే ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలంతా పాల్గొని సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

స్థలం: గుంపెల్లగూడెం, తేదీ: 18-03-2026

మీ సహకారం-ఒక కుటుంబానికి కొత్త ఆశ!

## ఎన్నారై కోనేరు శశాంక్‌ని మర్యాదపూర్వకంగా కలసిన బిజెపి నాయకులు బీబీ పటేల్



పోతంగల్/ మార్చ్ 17/(జన సంఘర్షణ)

పొతంగల్ మండల కేంద్రంలో ఈరోజు బాన్సువాడలో బిజెపి నాయకులు, బీబీ పటేల్, ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్‌ని, పోతంగల్ బిజెపి యూత్ డైనమిక్ లీడర్, పబ్బ శేఖర్‌ని, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.. కోనేరు శశాంక్ కరతాధనులతోని స్వాగతం పలకడం జరిగింది.. ఈ కార్యక్రమంలో, పబ్బ శేఖర్, నవీన్, ఉమ్మడి మండల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోతంగల్ హనుమాన్ ఆలయానికి ఐదు లక్షల రూపాయల పదహారువేలు విరాళం అందజేసిన రాజశేఖర్





పొతంగల్ /బస్వాపూర్ /మార్చ్ 17 (జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా బస్వాపూర్ గ్రామానికి చెందిన ముమ్మలనేని రాజశేఖర్ సోమవారం పొతంగల్ గ్రామంలో ఏప్రిల్ 2న జరగబోయే హనుమాన్ మందిర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఆహ్వానం ఇవ్వడానికి వెళ్లిన పోతంగల్ గ్రామ పెద్దలకు హనుమాన్ ఆలయం అభివృద్ధికి తన వంతుగా ఐదు లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. హనుమాన్ మందిరం కమిటీ తరపున రాజశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## 4, 5వార్డుల ప్రజలకు నీటి కొరత రాకుండా కొత్తగా సింగిల్ ఫేస్ మోటర్ వేసిన గ్రామ సర్పంచ్



పొతంగల్ /కుడిచర్ల /మార్చ్ 17 (జనసంఘర్షణ)

పోతంగల్ మండల కేంద్రంలో కోడిచర్ల గ్రామంలో నీటి సరఫరా కష్టాల్లో ఉన్న నాలుగు ఐదు వార్డులలో సింగల్ ఫేస్ మోటర్ వేసిన గ్రామ సర్పంచ్ కవిత, మాజీ సర్పంచ్ ఇర్వంత్, నాలుగు ఐదు వార్డు మెంబర్ రామక్క, రమేష్ గ్రామ ప్రజలు తదిత రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ వాటర్ డిస్పోచర్ విరాళంగా అందించిన ఎన్నారై గల్ఫ్ విలేజ్ డెవలప్మెంట్ కమిటీ



రాజన్న సిరిసిల్ల జిల్లా . మార్చి 17 . (జన సంఘర్షణ)

బోయిన్పల్లి మండల కేంద్రంలోని రత్నంపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు వేసవిని దృష్టిలో ఉంచుకొని చల్లని నీరు అందించాలనే ఉద్దేశంతో ఎన్ఆర్ఐ గల్ఫ్ విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో వాటర్ డిస్పెన్సర్ విరాళంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సంపత్ కుమార్ ఉపాధ్యాయురాలు శోభ పిల్లలు మరియుఎన్నారై గ్రూపు సభ్యులు ఇటిక్యాల రాజయ్య, బూత్కూరి పరుశురాం, కౌడగాని రామోజీ, మార రాజేందర్, చిలువేని రాజు, ర్యాగల్ల శ్రీనివాస్, ర్యాగల్ల నరేష్, అత్తిన మహేష్, ఊగిలా కార్తీక్ పాల్గొనడం జరిగింది

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

◆ **బిజెపి మండలాధ్యక్షుడు వేముల నవీన్ డిమాండ్**

కోటగిరి, మార్చ్ 17 . (జన సంఘర్షణ )



కోటగిరి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద బిజెపి మండల అధ్యక్షుడు వేముల నవీన ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి తాహసిల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ..... రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు అనేక హామీలను ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు ఇప్పటివరకు హామీని కూడా నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు దివ్యాంగులకు పెన్షన్లు కల్యాణ లక్ష్మి రైతులకు రైతుబంధు సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర నిరాశన గ్రామ ప్రజలు వ్యక్తం చేస్తున్నారని ఎద్దేవా చేశారు . మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటూ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతు భరోసా ఇప్పటివరకు రైతులకు అందకపోవడం చాలా బాధాకరం అన్నారు.రైతులకు పెట్టుబడి కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పెన్షన్ కొరకు దరఖాస్తులు పెట్టిన వారందరినీ గుర్తించి వెంటనే పెంచిన అమలు చేయాలన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులు లో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలను నేటి వరకు పరిష్కారం కాలేదని ఎద్దేవా చేశారు. దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. గ్రామాలలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ మౌలిక సదుపాయాలు వీధి దీపాలు ప్రాథమిక సదుపాయాలైన సమస్యలపై వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని కోరారు. తహసిల్దార్ కార్యాలయంలో కులాదాయ ధ్రువీకరణ పత్రాలను జాప్యం లేకుండా వెంటనే నిర్ణీత సమయంలో ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వేముల నవీన్ హరి కోనేరు శశాంక్ సీనియర్ నాయకులు పుల్లల మోహన్రావు శ్యామల నాగేల్లి శ్రీనివాస్ జగదీష్ శ్యామ్ మామిడి సాయిలు దావులయ్య పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం పేదల సమక్షంలో రూ.5,000 ఆర్థిక సహాయం

బీర్కూర్ ; మార్చ్ 17 (జనసంఘర్షణ)



ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పేదలకు ఆర్థికంగా చేయూతనందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దోసాయి వెంకన్న పేద కుటుంబానికి రూ.5,000 నగదు సహాయం అందజేశారు. అదేవిధంగా 25 కిలోల బియ్యాన్ని కూడా అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొని దోసాయి వెంకన్న సేవలను అభినందించారు. పేదల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని కోరారు.

# నేను నకిలీ వైద్యున్ని

రుద్రూర్ /గ్రామం అక్బర్ నగర్/మార్చ్ 17/(జన సంఘర్షణ)



అంతా నా ఇష్టం ! నా ఇష్టప్రకారంగా వైద్యం చేస్తా అధికంగా డబ్బులు వసూలు చేస్తా అడ్డొస్తే నేను సైతం విలేకరిని ఏం చేస్తారో చూసుకుంటా. గప్చుప్ బండి వద్ద జరిగిన నిరాదరణ సిచ్యు వేషన్ రాసిన విలేకరులకు అక్బర్ నగర్ గ్రామంలో కొంతమంది సీక్రెట్ కెమెరాలు ఉన్నాయని రాసిన విలేకర్ సంబంధించిన కొన్ని వీడియోలు ఉన్నాయని బ్లాక్మెయిల పైసలు ఇవ్వకపోతే రాస్తున్నాడని అభియోగాల తో బ్లాక్మెయిల్ చేస్తున్నారని కేసులు చేయిస్తా. రుద్రూర్ మండల కేంద్రంలో నకిలీ వైద్యుని అరాచకం రోజురోజుకు మితిమీరి పోతుందని నక్లీ వైద్యున్ని తానే నకిలీ విలేకరిని అన్ని తానే అంటూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అందరికీ బ్లాక్ మెయిల్ చేస్తున్న నకిలీ వైద్యుడు. అదేవిధంగా విలేఖరి ఐడి కార్డులు ఇప్పిస్తానంటూ ఒక్కొక్కరి వద్ద ఐదు నుంచి ఆపై వేల రూపాయలు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు..! గ్రామ పెద్దల వద్దకు వెళ్తా అవసరమైతే పోలీసులకు ఫిర్యాదు చేస్తాం అవసరమైతే గుండాలను పెట్టి దాడులు చేస్తా (వార్త రాసిన విలేకరులపై) అంటూ బ్లాక్మెయిల్ రౌడీయిజం ఆ నకిలీ వైద్యుని అరాచకం!ఆస్పత్రిలో నిబంధనలకు విరుద్ధంగా కుట్లు వేయడం బెడ్ సౌకర్యం ఏర్పాటు చేయడంఇంకా ప్రతిరోజు ఆ నకిలీ వైద్యంపై కథనాలు ప్రచురితం అవుతూనే ఉన్నప్పటికీ దాడులు చేస్తానని బెదిరింపులు. అదేవిధంగా కేసులు చేస్తానంటూ బెదిరింపులు ఆ నకిలీ వైద్యుని అరాచకాలు రోజుకో కథనంతో ప్రజల ముందుకు వచ్చినప్పటికీ ఎలాంటి జంకు లేకుండా మితిమీరిన వైద్య సేవలు అందిస్తూ న్న రుద్రూరు మండల కేంద్రంలో నకిలీ వైద్యుని అరాచకాలు సంబంధిత జిల్లా వైద్యాధికారులు సైతం నిమ్మకు నీరు ఎత్తినట్టు ఉండడం ప్రశ్నార్థకంగా ఉంది !!

# తెలంగాణ విశ్వవిద్యాలయంలో "సైబర్ హైజీన్ ప్రాక్టీసెస్" పై అవగాహన బ్రోచర్ ఆవిష్కరణ

నిజామాబాద్: మార్చి 17 జన సంఘర్షణ




నిజామాబాద్‌లోని తెలంగాణ యునివర్సిటీలో నిర్వహించనున్న "సైబర్ హైజీన్ ప్రాక్టీసెస్" అనే అవగాహన కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను ఈరోజు విశ్వవిద్యాలయ ఉపకులపతి టీ. యాదగిరి, రిజిస్ట్రార్ యాదగిరి సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ యువత, విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ విశ్వవిద్యాలయం సమన్వయంతో నిర్వహిస్తున్నారు. "వార్తాలాప్" కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడనున్న ఈ అవగాహన కార్యక్రమం 25 మార్చి 2026 ఉదయం 10 గంటలకు తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ సెమినార్ హాల్‌లో జరగనుంది. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం డైరెక్టర్‌గా ప్రొఫెసర్ జి. రాంబాబు, ప్రిన్సిపాల్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ వ్యవహరిస్తుండగా, కన్వీనర్‌గా డా. ఎన్. స్వామి, అసిస్టెంట్ ప్రొఫెసర్ (సి), ఇంగ్లీష్ విభాగం, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, యూనిట్-3 బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆడిసిన్ డైరెక్టర్ ఆచార్య గంటా చంద్రశేఖర్, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య సంపత్ కుమార్, ఆచార్య రవీందర్ రెడ్డి, డాక్టర్ సాయిలు, డాక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్‌కు రైతుల ఉసురు తగులుతుంది

◆ **ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**

హైదరాబాద్, మార్చ్17 (జన సంఘర్షణ)



ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ కు రైతుల ఉసురు తగులుతుందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ లో అసెంబ్లీ ఆవరణలో బిజెపి ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ ల తో కలిసి నిరసన తెలిపిన సందర్భంగా అయన మాట్లాడారు.. సంపూర్ణ రుణ మాఫీ చేయడం తో పాటు రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. రాష్ట్రములో పీఎం ఫసల్ భీమా యోజన అమలు చేయాలని డిమాండ్ చేశారు.. ముధోల్ నియోజకవర్గం లో మొక్క జొన్న రైతులకు తక్షణమే నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బిజెపి పోరాటం చేస్తుందన్నారు..

# రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలి

◆ **పోతంగల్ ఏఓ నిషిత**

పోతంగల్/ మార్చి 17/(జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రం లోని అర్హు లైన రైతులందరూ రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసు కోవాలని మండల వ్యవసాయ అధికారి నిషిత మంగళవారం రోజున ఒక ప్రకటన తెలిపారు. ఎవరైతే కొత్తగా పొలం పట్ట చేయించుకున్నారో వారు రైతు భరోసా వచ్చుటకు దరఖాస్తు చేసుకోవాలి. తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం యాసంగి 2025. 2026 సంవత్సరం కింద కొత్త దరఖాస్తులు బ్యాంకు వివరాల అప్డేట్ కోసం అవకాశం కల్పించింది. 28, 02,2026 నుండి వరకు కొత్త పట్టా పాస్ బుక్ వచ్చిన రైతులు ఇప్పటివరకు రైతు భరోసా పొందని అర్హులైన రైతులు లేదా బ్యాంక్ వివరాలు నమోదు చేయని రైతులు వెంటనే నమోదు చేసుకోవాలి. (నమోదు కేంద్రం) రైతు వేదికలోని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ ఈ ఓ) వద్ద దరఖాస్తు చేసుకోగలరు. చివరి తేదీ 25,03,2026 వరకు ఉంది కావున రైతులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

# బోధన్ పట్టణంలో సాండ్ బజార్ ప్రారంభం

◆ **నేటి నుండి సాండ్ బజార్ అందరికీ అందుబాటులో**

బోధన్ : మార్చి 17 జన సంఘర్షణ

బోధన్ పట్టణంలోని పాండు పారం వద్ద జర్నలిస్ట్ కాలనీ అలాగే డబుల్ బెడ్‌రూం ఇళ్ల వెనుకల సాండ్ బజార్ ఏర్పాటు చేయడమైనది. ఇందిరమ్మ ఇళ్లు, ప్రైవేట్ ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి ఇబ్బందులు లేకుండా చేయాలనే ఉద్దేశంతో సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్. ఈ సాండ్ బజార్ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేవారు. ప్రైవేట్‌గా ఇండ్లు నీర్మిశీచుకొనే వారు మీ సేవ లేదా సాండ్.తెలంగాణ.జీఒవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో ఇసుక బుక్ చేసుకొనగలరు. బుకింగ్ సమయంలో ఇందిరమ్మ ఇళ్లకు మెట్రిక్ టన్నుకు రూ.500, ప్రైవేట్ ఇళ్లకు రూ.875 చెల్లించవలయును. ఒక ట్రాక్టర్‌కు 4 మెట్రిక్ టన్నులు ఇవ్వబడును, ఇందిరమ్మ ఇళ్లకు ట్రాక్టర్‌కు రూ.2,260, ప్రైవేట్ ప్రైవేట్ ఇండ్ల నిర్మాణానికి రూ.3,842 చెలించవలెను. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముందుగా వార్డు ఆఫీసర్ వద్ద సాండ్ కూపన్ తీసుకుని, హౌసింగ్ శాఖ సంతకం చేయించుకుని, తహసీల్దార్ సంతకం తీసుకొని మీ సేవ లో బుక్ చేసుకోవలేను. ఆ తర్వాత వచ్చిన ఆర్డర్ కాపీని పాండు తర్ఫా వద్ద ఉన్న టిఎస్ఎండిసి సాండ్ బజార్‌కు తీసుకువెళ్లి టిఎస్ఎండిసి అధికారులు ఝవీణజ వారికి ఇచ్చిన తర్వాత టిఎస్ఎండిసి వేరే వే బిల్ ఇచ్చినా తర్వాత ట్రాక్టర్ లో ఇసుకను తూకం చేసి నింపిస్తారు. బోధన్ మండలం, బోధన్ పట్టణంలో ఎవరికైనా ఇసుక అవసరమైతే ఈ విధానాన్ని అనుసరించాలి. పట్టణంలో వార్డు ఆఫీసర్, ఎఈ హౌసింగ్ ద్వారా, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి ద్వారా కూపన్ తీసుకుని రావలి




రేపటి నుంచి సాండ్ బజార్ అందరికీ అందుబాటులో ఉంటుందని, మీ సేవ లేదా ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకోవచ్చునాని తీయజేయడమైనది సబ్ కలెక్టర్ ఒక పట్టణంలో తెలియజేశారు.

# ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన

◆ **బోధన్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందర నిరసన తెలియజేశారు.**

బోధన్ : మార్చి 17 జన సంఘర్షణ



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ మరియు జిల్లా శాఖ, బోధన్ నియోజకవర్గ ఇన్చార్జ్ మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, ఎన్నికల హామీల అమలులో వైఫల్యాలను నిరసిస్తూ మంగళవారం రోజున బోధన్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందర నిరసన వ్యక్తం చేస్తూ తహసీల్దార్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బోధన్ మండల అధ్యక్షులు సిర్పసుదర్శన్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందర మోసపూరితమైన హామీలు ఇచ్చి గద్దే నెక్కిన తర్వాత ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా కళ్ళు తెరుచుకొని వెంటనే పెంచుతానన్న అన్ని రకాల పెన్షన్లను పెంచలని, అర్హులైన యువకులకు నిరుద్యోగ భృతి కల్పించాలని,రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని, రెండు లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, చదువుకుంటున్న విద్యార్థినిలకు ఇస్తానన్న స్కూటీలు ఇవ్వాలని, కల్యాణలక్ష్మి పథకంలో ఇస్తానన్న తులం బంగారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి జిల్కరి ప్రవీణ్ వివిధ మోర్చల అధ్యక్షులు, కార్యదర్శి లు, సభ్యులు,మండల బీజేపీ పార్టీ కమిటీ సభ్యులు, శక్తి కేంద్రం ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ‘అనేక’ ఉగాది సాహిత్య సంచిక ఆవిష్కరణ

◆ **సభకు హాజరైన పలువురు సాహితీవేత్తలు**

హైదరాబాద్, మార్చి 17 (జన సంఘర్షణ):

తెలుగుప్రభ దినపత్రిక ఆధ్వర్యంలో –అనేక’ ఉగాది సాహిత్య సంచిక ఆవిష్కరణ సభ ఘనంగా జరిగింది. సభకు వివిధ రంగాలకు చెందిన పలువురు సాహితీవేత్తలు హాజరయ్యారు. మంగళవారం బేగంపేటలోని హోటల్ ది ప్లాజాలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలుగుప్రభ సంపాదకులు సమయమంత్రి చంద్రశేఖర్ శర్మ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రెస్ అకాడమీ తొలి చైర్మన్ అల్లం నారాయణ హాజరుకాగా, సీనియర్ సంపాదకులు కె. శ్రీనివాస్ సంచికను ఆవిష్కరించారు. తొలి కాపీని ముఖ్య అతిథికి అందజేశారు. విశిష్ట అతిథులుగా కవి,వాగ్గేయకారులు గోరటి వెంకన్న, భూమిక స్త్రీవాద పత్రిక సంపాదకులు కొండవీటి సత్యవతి, కవి, విమర్శకులు, జర్నలిస్టు పసునూరి రవీందర్ హాజరయ్యారు. కాగా సంచిక సమీక్షను ప్రముఖ విమర్శకులు ఎ.కె . ప్రభాకర్ చేయగా, రచయిత, అనేక పుస్తక ఇన్‌చార్జ్ స్కైబాబ, శ్రీ జన చైతన్య పబ్లిషర్స్ పక్షాన కరణం భార్గవి, తెలుగుప్రభ సీఇఓ బి. రమేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సంచికలో పలువురి రచయితల ఇంటర్వ్యూలు, కథలు,వ్యాసాలు, కవిత్వం ఉన్నాయి. సభకు అధ్యక్షత వహించిన చంద్రశేఖర్ శర్మ మాట్లాడుతూ మనిషి జీవితం, అతని అనుభవాలు, ఆశయాలు, పోరాటాలు కలిపి సమాజాన్నినిర్మిస్తాయన్నారు. ఆ సమాజపు అనుభవనాలను, ఆలోచనలను విలువలను పదాల్లో నిలబెట్టేది సాహిత్యమన్నారు. అందుకే సాహిత్యం సమాజానికి అద్దం అని పండితులు చెబుతారన్నారు. మనిషిలోని స్వరాలను పదాల్లో బంధించి తరాలకు అందించేది సాహిత్యమన్నారు. అందుకే ఒక మంచి రచన కాలాన్ని బట్టి తరతరాలకు నిలిచి ఉంటుందన్నారు. అనంతరం గోరటి వెంకన్న మాట్లాడుతూ జీవితంలో జరిగే ప్రతిదీ, అద్దం చూపినట్టు అదే సాహిత్యంగా రాసుకొచ్చా. నా భాష మొత్తం మా ఊరిలో మాట్లాడే భాషే. తెలంగాణ నేల మనుషులు, మనుషుల స్పందనలే కవిత్వంగా రాశా. ఆకలి, అవమానం వంటివన్నీ కవితాత్మక వస్తువులుగా మార్చుకున్నా. మాది కళా హృదయం, అవమానం జరిగినప్పుడు వచ్చే అలజడిలో వచ్చే కవిత్వం మాది. మా కళా హృదయాన్ని ఏది కదిలిస్తుందో తెలీదు. పైగా విమర్శకులు ఏం చేస్తారో, ఏం రాస్తారోనని, మనకు అది సంబంధం లేదు. మేమేదో చిన్న ప్రపంచంలో రాసుకుంటూ పోవాలి. ఎవరున్నా లేకపోయినా నది పారుతున్నట్టు మనం నిత్యం పారుతుండాలి, దాంట్లో భాగంగా నదీ మూలం అంటే మార్క్సిజం, బుద్ధిజం ఏదైనా మర్చిపోతున్నాం” అని అన్నారు. అనంతరం ప్రముఖ విమర్శకులు ప్రభాకర్ మాట్లాడుతూ, “అనేక” పేరే నాకు చాలా ఇష్టమైనది, బహుళ, విభిన్న, సమూహ నాకు ఇష్టమైన పేర్లు. ప్రజాతంత్ర రెండు సంచికలను రెఫర్ చేశారు. ఇండియా టుడే వార్షికల సంచికల కాంట్రిబ్యూషన్ కూడా గొప్పదే. నేను ప్రజాతంత్ర, ఇండియా టుడే వార్షిక సంచికలు దాచుకునేవాడిని. ఈ సంప్రదాయం ఎప్పుడో మొదలైంది. ఆంధ్రపత్రిక సంచిక ఉగాది సంచికలుగా.. నా రూమ్ మేట్ ఒకాయన ఒక లైబ్రరీని దోచుకుని అన్నింటినీ ట్రంక్ పెట్టెలో దాచుకున్నాడు. మళ్లీ ఆరోజుల్లోకి తీసుకెళ్లినందుకు స్కైబాబాకు, సమయమంత్రి శర్మగారిని అభినందిస్తున్నా. స్కై దీన్ని కసిగా చేశాడు, తనను తాను ప్రూవ్ చేసుకోవడానికి శర్మగారు అవకాశం ఇచ్చారు. ఒక్క యాడ్ కూడా లేదు కాబట్టి వ్యాపారం కాదు అని మాట్లాడటానికి వచ్చా లేకపోతే వచ్చేవాడిని కాదు. ఈ సంచిక ప్రత్యేకత ఏంటి అంటే..ఇందులో అనేక స్వరాలున్నాయి. అనేక స్వరాలకు వేదిక కల్పించింది. అనేక సామాజిక అస్తిత్వాలకు వేదిక కల్పించింది. అందులో సంచికకు ఒక దృక్పథం ఉంటుందా అనే ఆలోచన నాకొచ్చింది. ఎడిటర్‌కు ఓ ఆలోచన ఉంటుంది కదా ఎవరిని అడగాలి, ఇంటర్వ్యూ ఎవరు ఎవరు చేయాలని, వాళ్ల ఆలోచనలేంటి, వ్యాసాలు ఎవరి దగ్గరి నుంచి తీసుకుంటున్నారు, వ్యాసాలు అడిగినటువంటి వారు ఏ దృక్పథంతో ఉన్నారు. అవి ఈ సంచికకు ఎలాంటి బలం అందజేసాయి వంటివి. 57 కవితలు ఈ పుస్తకంలో ఉన్నాయి. బహుజన కవిత్వం పేరుతో యువ కవులు, తెలంగాణ లిటరరీ కాంగ్రెస్‌లో కొత్త స్వరాలు..అంటే యంగ్‌స్టర్స్‌ను కూడా స్కై గుర్తించి, వారితో రాయించారు. ఇంటర్వ్యూ ఇచ్చిన వారు, తీసుకున్న వారు ఈ పుస్తకంలో మరో ప్రత్యేకత అని అన్నారు. తెలుగుప్రభ సంపాదకుడైన సమయమంత్రి చంద్రశేఖర్ శర్మ, స్కై బాబాతో కలిసి తాను సుదీర్ఘకాలంగా పనిచేశా.. వారితో మంచి అనుబంధమున్నవారని కే శ్రీనివాస్ అన్నారు. ఈ సంచినకు చూసినప్పుడు నాకు కూడా ప్రజాతంత్ర సంచికకు సంబంధించిన జ్ఞాపకాలు వచ్చాయి. చాలా పత్రికల్లో సాహిత్య పేజీలు రెగ్యులర్ గా ఉండట్లేదు, ఆ సమయంలో ఆరోజుల్లో వచ్చిన సాహిత్య ప్రత్యేక సంచికలు అందరూ ఆహ్వానించారు. ఆన్‌లైన్లో పేజీలతో సహాచూస్తే ఇప్పుడు సాహిత్య పేజీలకు.. అంటే అక్షరానికి కరువు లేదు. ఆ సందర్భంలో ఈ అనేక అనేది వచ్చింది. మరి ఇది ఎలాంటి ఇంపాక్ట్ కలిగిస్తుంది, ఆసక్తి కలిగిస్తుందనేది ఆసక్తికర విషయం. తప్పనిసరిగా ఇటువంటి సంచిక అనేది ఒకటి అవసరం. ఈ సంచికలు ఏం చేస్తాయంటే ఒరిజినల్ సాహిత్యాన్ని క్రియేట్ చేయటాన్ని పక్కన పెట్టండి, సాహిత్య రంగంలో ఎటువంటి ఆలోచనలు నడుస్తున్నాయి, ఏ ట్రెండ్స్ నడుస్తున్నాయి, ఏ ప్రవాహాలున్నాయి, దాని గమనం ఎట్లా ఉంది దాంట్లోని సమస్యాత్మక చర్చనీయాంశాలు ఏంటి.. దాని గురించి చెప్పటానికి ఈ సంచిక ప్రయత్నించిందన్నారు.. ఈవేళ ఏమి డిబేట్స్ ఉన్నాయో అవి ఈ సంచికలో ఉన్నాయి. కాబట్టి అనేక అనేది తీసుకురావటం ఓ అప్రాప్రియేట్ పని అని, సరైన సమయంలో సరైన పని చేశారని నేను తెలుగుప్రభ బృందాన్ని అభినందిస్తున్నానని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన అల్లం నారాయణ మాట్లాడుతూ, “అనేక” పుస్తకం ద్వారా స్కై మరొకసారి సంచలనం సృష్టిస్తున్నాడన్నారు. ఈవేళ కొందరు దీపావళి సంచికలు.. ఆ సంచికలు అనుకుంటున్నారు కానీ ప్రజాతంత్రలో ఒక సాహిత్య సంచిక ప్రత్యేకంగా తెచ్చారని గుర్తు చేశారు. అది దాదాపు ఓ ఆరు నెలలపాటు చర్చోపచర్చలకు దారి తీసిన సంచిక అని అన్నారు. ఈ సందర్భం మళ్లీ ఆశ్చర్యంగా 25 సంవత్సరాల తరువాత రావటం విశేషమన్నారు. ప్రస్తుతం ఇప్పటి సామాజిక వాతావరణం చాలా విచిత్రంగా పిచ్చెక్కినట్టుంది. జనజీవన స్రవంతి చాలా తారుమారుగా ఉంది. యువతేమో ఉద్యమాలు ఫేస్‌బుక్‌లో జరుపుతున్నారు, నివాళి అన్నీ ఫేస్‌బుక్‌లోనే నడుస్తున్నాయి. ఇలాంటి కాలంలో మనం జీవిస్తున్నప్పుడు ఒక సాహిత్య ప్రపంచాన్ని పరిచయం చేయటం అనేది చాలా సాహసంతో కూడిన చర్య అని నా అభిప్రాయం. డిజిటల్ యుగంలో జీవిస్తూ, డిజిటల్ యుగంలో మరణిస్తున్నాం, పిల్లగాళ్లంతా వచ్చాక సాహిత్యం చూస్తే పాత దృష్టి కోణంలో చూస్తే గాఢత ఏదీ, మనం కోరుకునేది గాఢత, కొత్త పిల్లలేమో గాఢత కోరుకోరు. కేవలం తనను తాను వెల్లడి చేసుకుంటున్నారు, వాళ్ల రెప్రజెంటేషన్ పెరగాలి, చాలా మంది పిల్లగాళ్లకు తెలంగాణ చరిత్ర కూడా తెల్వదు. తెలంగాణ ఉద్యమం జరిగింది అని కూడా తెలియదు, ఇక వీళ్లకు నక్సల్ బరి ఉద్యమం ఏం తెలుసు. ప్రపంచం మారుతున్న క్రమంలో గ్రహాంతరవాసుల్లా కొన్ని విషయాలు, వ్యక్తులను యువత చూస్తోంది. తలవంచని మనిషి కావాలని గోరటి వెంకన్న ఈ పుస్తకంలో ఇంటర్వ్యూలో అంటారు. ఆ తలవంచని మనిషి ఇప్పుడు కావాలని అన్నారు.



# ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్

**- గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్‌గా డాక్టర్ కవితా రెడ్డి బాధ్యతలు**

హైదరాబాద్ డిస్క్ మార్చి 17

నిజామాబాద్‌కు చెందిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కవితా రెడ్డి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్‌గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ హాజరయ్యారు. ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేస్తానని కవితా రెడ్డి తెలిపారు.



## ఎల్లారెడ్డి మండలంలో వడగండ్ల వాన..

ఎల్లారెడ్డి.మార్చ్ 17 (జనసంఘర్షణ)

ఎల్లారెడ్డి మండలంలో మంగళవారం రాత్రి 7 గంటల సమయంలో వడగండ్ల వాన కురిసింది. ఒకేసారి ఈదురు గాలిలతో కురిసిన వర్షం వడగల్ల వనగా మారింది. మండలంలోని మల్కాపూర్, మత్తమాల, అల్మాజీపూర్, రుద్రారం తదితర గ్రామాల్లో సాయంత్రం 6:30 తర్వాత కొద్దిసేపు భారీ వర్షం కురిసింది. కొద్దిసేపు కురిసిన వర్షంతో పాటు 7 గంటల సమయంలో పది నుంచి 20 ఎంఎం సైజులో వడగల్లు కురవడంతో ప్రజలు రైతులు ఆందోళన చెందారు. భారీగా కురిస్తే పంటలతో పాటు గృహాలకు నష్టం వాటిలితుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పంటలకు వడగళ్ల వాన వల్ల నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.



## బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో..

మార్చ్ 17 (జన సంఘర్షణ)



భీర్కూర్ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో భిర్కూర్ మండలం అన్నారాం గ్రామంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో 50 మందికి పరీక్షలు చేయగా వీరిలో మోతి బిందు ఉన్న 08 మంది పేషంట్స్ నీ అపరేశాన్ కొరకు బోధన్ కి రిఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటి వైద్య సహాయకులు అజయ్, భీర్కూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలే రమేష్, జోన్ చైర్మన్ కొట్టురి సంతోష్, లయన్స్ క్లబ్ క్యాంప్ ఇంచార్జీ హన్మంతు రావ్ పటేల్, కార్తీక్ పటేల్, కిసెక్రటరి మోహన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిషని కలిసిన తెలంగాణ కార్మిక సమైక్య నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం ఇల్లెందు : ప్రతినిధి( జన సంఘర్షణ )



తెలంగాణ కార్మిక సమైక్య ( టీకేఎస్ ) నాయకులు ఈరోజు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిషని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బయ్యారం మండల మహిళా అధ్యక్షురాలు నందిపాటి భవాణి నేతృత్వంలో ప్రతినిధి బృందం కలెక్టర్‌ను కలిసి పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దైద సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాద్పల్లి వెంకన్న, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మధ్యల ఉపేంద్ర, టౌన్ అధ్యక్షుడు నారాయణ, దంతాలపల్లి మండల అధ్యక్షుడు, బయ్యారం మండల మహిళా అధ్యక్షురాలు నందిపాటి భవాణి, బి. సైదమ్మ, బాబు, దైద సుధాకర్, మహిళా జిల్లా అధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కార్మికుల సమస్యలు, సంక్షేమం, స్థానిక అంశాలపై కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించినట్లు నాయకులు తెలిపారు.

## పెద్ద హనుమాన్ ఆలయం వద్ద మహా పడి పూజ

పోతంగల్ /మార్చ్ 17/(జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలో పెద్ద హనుమాన్ మందిరం వద్ద మంగళవారం మహా పడి పూజ ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మహా అన్న ప్రసాదం స్వాములకు, భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల గురుస్వాములు, గంట్ల రవి, సూదం భూమయ్య గ్రామ సర్పంచ్ కల్లూరి సంధ్య బజరంగ్, వార్డ్ మెంబర్ పంచరెడ్డి అనిల్ ,శ్రీకర్ మహారాజ్ , వ్యాస్ మహారాజ్ మహేందర్ సేట్, బెల్లం రాజు, బస్వంత్, గాండ్ల గజ్జు, మిత్ర బృందం, గ్రామ పెద్దలు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్త్ ఫేస్ మసీదులో ఇఫ్తార్ విందు

◆ **ఏర్పాటు చేసిన సూర్య ఉదయం తెలంగాణ ఎడిటర్ భాషా.**

హైదరాబాద్, మార్చి 17,(జన సంఘర్షణ):



కూకట్పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ ఫోర్త్ ఫేస్ మస్జిద్ లో సూర్య ఉదయం తెలుగు దినపత్రిక తెలంగాణ ఎడిటర్ వారి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగినది. భాష మాట్లాడుతూ ఈ రంజాన్ మాసంలో పదిమందికి భోజనం రూపంలో అలాగే ఎటువంటి దానాలైనా చేస్తే ఆ అల్లా వారికి మంచి ఆరోగ్యమైన మంచి సంపాదన ఎల్లప్పుడూ అలా దీవెనలు ఉంటాయని తెలియజేశారు. ఈ సందర్భంగా మజీద్ కి విచ్చేసిన సుమారు 300 మందికి విందు ఏర్పాటు చేసి ఆ తర్వాత ప్రత్యేక ప్రార్థనలు చేసుకుని ఆ అల్లా ఆశీర్వాదం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు అలాగే బంధు స్నేహితులు మసీద్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేసిన బిఆర్ఎస్ నాయకుడు

రుద్రూర్: మార్చి17( జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రం. 30/ మంది ముస్లిం సోదరుల కుటుంబాలకు రుద్రూర్ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు కొత్తపల్లి రవి కిరణ్ రంజాన్ పండగ సందర్భంగా తోఫాలను పంపిణీ చేశారు. దీంతో ముస్లింలు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు శేఖర్, మైనార్టీ నాయకులు వసీశీ,అఫ్రాజ్, మోబీన్,నిజం తదితరులు పాల్గొన్నారు.

## వేలేరు జెడ్పీహెచ్ఎస్లో విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

**వేలేరు :**



వేలేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల అభ్యాసాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో మెరుగైన కార్యక్రమం నిర్వహించారు. బ్యాంకు సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఆరు నుండి తొమ్మిదో తరగతి వరకు చదువుతున్న ప్రతిభావంతులైన బాలికలకు సైకిళ్లు మరియు విద్యా అవసరాలకు సంబంధించిన కిట్లను ఘనంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వేలేరు మండల సర్పంచుల వేదిక అధ్యక్షుడు మరియు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బిల్లా యాదగిరి, బ్యాంకు శాఖాధికారి కుమారస్వామి పాల్గొని విద్యార్థినులకు సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధికి ఇటువంటి ప్రోత్సాహకాలు ఎంతో అవసరమని తెలిపారు. సైకిళ్లు అందించడం వల్ల విద్యార్థినులు పాఠశాలకు సులభంగా చేరుకోవడమే కాకుండా చదువుపై మరింత దృష్టి పెట్టగలరని పేర్కొన్నారు. సర్పంచ్ బిల్లా యాదగిరి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 480 పాఠశాలలలో కొద్దిపాటి పాఠశాలలకు మాత్రమే ఈ అవకాశం లభించగా మన వేలేరు పాఠశాల ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. దీనికి బ్యాంకు శాఖాధికారుల కృషి ప్రధాన కారణమని అభినందించారు. విద్యార్థినులు చదువులో మరింత కృషి చేసి ఉన్నత స్థానాలను అందుకోవాలని ఆకాంక్షిం చారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజయోగ ఆశ్రమంలో ఆధ్యాత్మిక వాతావరణం

**రంజోల్ రాజయోగ ఆశ్రమంలో హోమ కార్యక్రమం**





**జహీరాబాద్:**
రంజోల్లోని రాజయోగ ఆశ్రమంలో మడివాల చంద్రశేఖర్ న్యాల్కల్ ఆధ్వర్యంలో హోమ కార్య క్రమం భక్తి భావంతో జరిగింది. ఈ కార్యక్రమంలో వేద పండితుడు పూజ్య శ్రీశ్రీశ్రీ డాక్టర్ శ్రీ రాజయ్య స్వామి జీ వేద మంత్రోచ్చారణలతో హోమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన భక్తులు హోమాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.... ధర్మం, భక్తి, ఆధ్యాత్మికత మన జీవితంలో శాంతి, సౌఖ్యాలను ప్రసాదిస్తాయని, ఇలాంటి హోమాలు సమాజానికి శుభఫలితాలు అందిస్తాయని తెలిపారు. భక్తులు ఎల్లప్పుడూ దైవభక్తితో జీవించాలని సూచించారు. హోమం ద్వారా భక్తులకు ఆధ్యాత్మిక శాంతి, ఆశీర్వాదం లభిస్తాయని డాక్టర్ శ్రీ రాజయ్య స్వామి పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బంధువులు, రజక సంఘం సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 30న చలో హైదరాబాద్ పిలుపు

**- లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడి విజయవంతం చేయాలి**

**-ప్లంబర్ వర్కర్లకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ**

**-కార్మిక హక్కుల కోసం సంఘాల డిమాండ్లు వెల్లువ**



**ఉప్పల్ :**
భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 30న నిర్వహించనున్న "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. రామంతాపూర్ రామ్ రెడ్డి నగర్లోని మల్లన్న గుడి సమీపంలో ప్లంబర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను పంపిణీ చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జే వెంకన్న, జిల్లా సహాయక కార్యదర్శి సిహెచ్ జంగయ్య మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం చలో హైదరాబాద్ కార్యక్రమం ఎంతో కీలకమని తెలిపారు. మార్చి 30న లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్యంగా సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలని, భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు పథకాలను ప్రైవేటు బీమా సంస్థలకు అప్పగించిన అనుమతిని ఉపసంహరించుకోవాలని కోరారు. జీవో నెంబర్ 12ను సవరించి వెల్ఫేర్ బోర్డు పథకాలను ప్రభుత్వమే నేరుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులు పనిచేసే ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, షెడ్లు, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. పెళ్లి కానుక, ప్రసూతి పథకాల కింద ఇవ్వబడే ఆర్థిక సహాయాన్ని ఒక్కొక్కటికి లక్ష రూపాయల వరకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్లంబర్ వర్కర్స్ యూనియన్ నాయకులు లాలు, సిద్ధులు, నరసింహ, ఎల్లయ్య, గంగారాం తదితర కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్కు సౌత్ ఇండియ జాయింట్ సెక్రటరీ గా పగిడి సాయికృష్ణ నియామకం

**ఉప్పల్,**




తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్కు సౌత్ ఇండియ జాయింట్ సెక్రటరీ గా పగిడి సాయికృష్ణ ను నియమిస్తూ సంస్థ చైర్మన్ మాధవ్ ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం హబ్సిగూడలోని కార్యాలయంలో ఈ మేరకు జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ నియామక పత్రాన్ని పగిడి సాయి కృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీగా నియమితులైన పగిడి సాయికృష్ణ మాట్లాడుతూ..నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన చైర్మన్ మాధవ్ ,మా నియామకానికి కృషి చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం నా శక్తి మేరకు పనిచేస్తానని బాధితులకు అండగా నిలిచి, న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## భగాయత్లో ఎంఎంసీ కార్యాలయ నిర్మాణానికి శ్రీకారం

**-రూ.98 కోట్లతో 10 ఎకరాల్లో ఆధునిక భవనం**

**-స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ ఇంచార్జీలు**

**-సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**







**ఉప్పల్ :**
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) ప్రధాన కార్యాలయాన్ని ఉప్పల్ భగాయత్ ప్రాంతంలో నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మూసీ నది ఒడ్డున 10 ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ. 98 కోట్ల వ్యయంతో ఆధునిక సదుపాయాలతో ఈ భవనం నిర్మించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జీలు తెలిపారు. మంగళవారం ఎల్బీనగర్ ఇంచార్జి మధుయాష్కీ గౌడ్, మేడ్చల్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి కలిసి భగాయత్లో ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, మాజీ బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, ధన్పాల్ రెడ్డి, పవని రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు సంబంధిత శాఖల అధికారులు ఈ ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు నేతలు తెలిపారు. ఎంఎంసీ పరిధిలోని ఉప్పల్, మల్కాజిగిరి, ఎల్బీనగర్, మేడ్చల్ నియోజకవర్గాలకు ఉప్పల్ కేంద్రంగా ఉండటంతో ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఉప్పల్లో కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని తీసుకున్న నిర్ణయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ నేతలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయితే ప్రాంతీయ అభివృద్ధికి ఊతమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

**గెలుపొందిన జట్టుకు ట్రోఫీ, మెడల్స్ అందజేసిన సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ.నర్సింహా**

**గంజాయి మత్తును వదలాలి అనే పాటతో యువతను అలరించిన పల్లె నర్సింహా**







**ఉప్పల్ ,:**
భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ. నర్సింహా పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ సీ గ్రౌండ్స్ లో 12నుండి 17వరకు నిర్వహించిన భగత్ సింగ్ ప్రీమియర్ లీగ్(బీపీఎల్) బహుమతుల ప్రదానోత్సవంలో గెలుపొందిన తపస్యా మరియు నృపతుంగ జట్ల విజేతలకు ఈటీ. నర్సింహా, ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర సాంస్కృతిక కళామండలి సభ్యులు పల్లె నర్సింహా, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర బహుమతులు అందజేశారు. ఈ సంధర్భంగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ. నర్సింహా మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడం, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించిన భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగిందన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరుడైన విప్లవకారుడు భగత్ సింగ్ స్ఫూర్తి యువతకు మార్గదర్శకమని అన్నారు. భగత్ సింగ్ వంటి మహనీయుల త్యాగం యువతకు ప్రేరణ. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, పోరాట స్ఫూర్తిని పెంపొందిస్తాయన్నారు . డ్రగ్స్ వంటి దుష్ప్రభావాల నుండి దూరంగా ఉండి క్రీడలు, విద్యలో ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల కోసం క్రీడా మైదానాలు, ఆధునిక శిక్షణ కేంద్రాలు, కోచింగ్ సదుపాయాలు మరియు ఆర్థిక సహాయ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో రాష్ట్రాన్ని క్రీడల రంగంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వం కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నేర్లకంటి శ్రీకాంత్, సీపీఐ హైదరాబాద్ జిల్లా సమితి సభ్యులు చెట్టుకింది శ్రీనివాస్, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్, భగత్ సింగ్, భాను, దశరథ్, అవినాష్, సంతోష్, ఏఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు అనీల్ కుమార్, రాష్ట్ర సమితి సభ్యులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## "సినీవర్స్" నూతన మల్టీప్లెక్స్ ఘన ప్రారంభం

**-ఆధునిక సదుపాయాలతో ప్రేక్షకులకు కొత్త అనుభవం**

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్**



**ఉప్పల్ :**
ఉప్పల్ డివిజన్లో నూతనంగా ఏర్పాటు చేసిన "సినీవర్స్" మల్టీప్లెక్స్ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మల్టీప్లెక్స్ యజమానులు శంకర్, రాజ్ కుమార్, అనిల్ ముదిరాజ్లకు ముఖ్య అతిథులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బన్నాల గీత మాట్లాడుతూ గతంలో "ఏషియన్ సినీ స్క్వేర్"గా ఉన్న ప్రాంగణాన్ని నూతనంగా "సినీవర్స్" పేరుతో అభివృద్ధి చేయడం అభినందనీయమని అన్నారు. ఉప్పల్ ప్రాంత ప్రజలకు ఆధునిక సౌకర్యాలతో కూడిన వినోద కేంద్రం అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. మల్టీప్లెక్స్ నిర్వాహకులు మాట్లాడుతూ "సినీవర్స్" గుజరాత్కు చెందిన ప్రతిష్ఠాత్మక మల్టీప్లెక్స్ శ్రేణిలో భాగమని తెలిపారు. 4కే ప్రొజెక్టర్లు, డాల్బీ అట్మోస్ స్క్రీన్లు, 7.1 డాల్బీ సౌండ్ వ్యవస్థతో అత్యాధునిక సాంకేతికతతో ప్రేక్షకులకు ఉత్తమమైన సినిమా అనుభవాన్ని అందించనున్నట్లు వివరించారు. అలాగే సరసమైన ధరల్లో తినుబండారాలు, వృద్ధులు మరియు దివ్యాంగుల కోసం ఎస్కలేటర్ వంటి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల్ ప్రాంత సీనియర్ నాయకులు, స్థానిక ప్రముఖులు, మల్టీప్లెక్స్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## బీరప్పగడ్డలో సిసి రోడ్డు పనుల పర్యవేక్షణ

**-95 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు వేగవంతం**

**-సకాలంలో అన్ని పనులు పూర్తి చేస్తాం:మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ముదిరాజ్**



**ఉప్పల్ :**
చిల్కానగర్ డివిజన్ పరిధిలోని బీరప్ప గడ్డ లైబ్రరీ ఎదురుగా ఉన్న వీధుల్లో 95 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్థాయీ సంఘ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పరిశీలించారు. పనుల పురోగతిని ప్రత్యక్షంగా తెలుసుకుంటూ సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా బన్నాల గీత ముదిరాజ్ మాట్లాడుతూ డివిజన్లో అనుమతించిన సిసి రోడ్డు పనులను దశలవారీగా పూర్తి చేస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న పనులను కూడా స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సిసి రోడ్డు నిర్మాణంలో నాణ్యతకు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకూడదని, కనీసం 4.5 మీటర్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. పరిస్థితులు అనుకూలించనప్పుడు రోడ్డు పొడవును పెంచి ప్రజలకు సౌకర్యం కల్పించాలని సూచించారు. నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు కచ్చితంగా పర్యవేక్షణ చేయాలని కోరారు. అదేవిధంగా పనుల వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.

# ఈదురుగాలులకు నేలమట్టమైన పంటలు

-కోతకు సిద్ధమైన మొక్కజొన్న,వరి పంటలకు భారీ నష్టం

-ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని దేవునూర్ రైతుల విజ్ఞప్తి



**ధర్మసాగర్ :** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని దేవునూర్ సహా పలు గ్రామాల్లో నిన్న రాత్రి వీచిన ఈదురుగాలులు రైతులను తీవ్రంగా దెబ్బతీశాయి. ఒక్కసారిగా బలంగా వీచిన గాలుల కారణంగా ఎకరాల కొద్దీ సాగుచేసిన మొక్కజొన్న, వరి పంటలు నేలమట్టమయ్యాయి. కోత కు సిద్ధంగా ఉన్న పంటలు క్షణాల్లో నేలకొరిగిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా దేవునూర్ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో రైతులు పెద్దఎత్తున సాగుచేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అప్పులు చేసి, ఎంతో శ్రమతో పెంచిన పంటలు ఒక్కసారిగా నాశనం కావడంతో రైతులు ఆర్థికంగా కుంగిపోయారు. పంటలు కోత దశలో ఉండటంతో నష్టం మరింత పెరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై అధికారులు వెంటనే స్పందించి నష్టపోయిన పంటలను పరిశీలించాలని, పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని రైతులు కోరుతున్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు తగిన పరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రకృతి విపత్తుల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని, తక్షణ చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని దేవునూర్ రైతులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

-బిజెపి మండల అధ్యక్షులు జుబ్బూరు రమేష్



**అన్నపురెడ్డిపల్లి** తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ పిలు పుమేరకు జిల్లా అధ్యక్షులు ఆదే శాలతో అన్నపరెడ్డిపల్లి బిజెపి అధ్య క్షులు జుబ్బురు రమేష్, ఆధ్వ ర్యంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ మండల తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రైతు భరోసా అందిస్తామని, మహిళలకు 2500 రూపాయలు ప్రతి నెల ఇస్తామని, జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేసి ఉద్యోగ నోటిఫికేషన్ ల ద్వారా ఉద్యోగాలు కల్పిస్తామని , కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం కింద తులం బంగారం ఇస్తామని, వృద్ధులు వితంతువులు వికలాంగుల పింఛన్లను పెంచుతామని అదే విధంగా కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని ఇలా 420 హామీలతో గద్దనెక్కింది రేవంత్ రెడ్డి, ప్రభుత్వం పానలలో వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైంది కావున వెంటనే ప్రభుత్వము స్పందించి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ ప్రజల తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జటంగి కృష్ణ , బాల కిరణ్ శర్మ, మండల నాయకులు నాగల నరసింహారావు, సైదులు, వెంకటేశ్వరరావు, సత్యం, పాల్గొన్నారు.

# ఉగాది పురస్కారాల్లో ఘన సన్మానం

- వెంకటరెడ్డి యక్కంటికి విశేష గౌరవం



**కూకట్పల్లి** తెలుగు సంవత్సరాది పవిత్ర ఉగాది పండు గను పురస్కరించుకుని "రెడ్డి గర్జన పత్రిక" ఆధ్వర్యంలో నిర్వహిం చిన "రెడ్డి ఉగాది పురస్కారాలు" ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖులను సన్మానిస్తూ, వెంకటరెడ్డి యక్కంటి గారిని ప్రత్యేకంగా మెమోటో, శాలువాతో ఘనంగా సత్కరించారు.సాంప్రదాయ వాతావర ణంలో నిర్వ హించిన ఈ వేడుకలో పలువురు ప్రముఖులు, ఆహ్వానితులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వెంకటరెడ్డి యక్కంటి గారి సేవలను కొనియాడుతూ నిర్వా హకులు ప్రశంసలు కురిపించారు.

# పాములపాడు పిహెచ్ సిలో తహసీల్దార్ సరోజ పావని ఆకస్మిక తనిఖీ

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు సిబ్బందికి

తహసీల్దార్ హెచ్చరిక




**మడుగులపల్లి:** మండల పరిధిలోని పాములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం మడు గులపల్లి తహసీల్దార్ సరోజ పావని ఆకస్మిక తనిఖీ నిర్వహించి అధికారులను, సిబ్బందిని ఉలిక్కిపడేలా చేశారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నల్గొండ నుండి వచ్చి న ప్రత్యేక డాక్టర్ల బృందం స్థానిక పాములపాడు డాక్టర్లు నిర్వహిస్తున్న వైద్య శిబి రాన్ని ఆమె స్వయంగా పరిశీలించారు.సిబ్బందికి కఠి న ఆదేశాలు తనిఖీ సందర్భంగా తహసీల్దార్ ఆసుపత్రిలోని అటెండెన్స్ రిజిస్టర్లను, మందుల నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందాలి. విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా, సమయపాలన పాటించకపోయినా కఠిన చర్యలు తప్పవు అని సిబ్బందిని హెచ్చరించారు. ముఖ్యంగా మందుల పంపిణీలో పారదర్శకత ఉండాలని, ప్రతి రోగికి అవసరమైన చికిత్స అందేలా చూడాలని ఆదేశిం చారు.అధికారుల సమక్షంలో వైద్య సేవలుఈ తనిఖీలో తహసీల్దార్‌తో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్, గ్రామ పంచా యతీ అధికారి కూడా పాల్గొన్నారు. నల్గొండ నుండి వచ్చిన నిపుణులైన డాక్టర్లు స్థాని క ప్రజలకు రక్త పరీక్షలు, బీపీ, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మం దులు పంపిణీ చేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన ప్రజాపాలన లక్ష్యం నెరవే రాలంటే క్షేత్రస్థాయి అధికారులు, వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని తహ సీల్దార్ స్పష్టం చేశారు. తహసీల్దార్ ఆకస్మిక తనిఖీతో మండలంలోని ఇతర శాఖల అధికారుల్లోనూ చర్చ మొదలైంది.

# మానవజాతి మనుగడకు ఆధారభూతం శ్రీమద్రామాయణం

-డాక్టర్ మల్లు వేంకట రెడ్డి,తితిదే

-మన్నెగుంట గ్రామంలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు





**కర్నూల్ :** సమస్త మానవజాతి మనుగడకు ఆధారభూతం శ్రీమద్రామాయణమని, మానవుడు ఎలా జీవిస్తే ఆదర్శ మానవుడవుతాడు, ఎలా నడిస్తే సమాజానికి లోక కంఠకుడవుతాడో శ్రీమద్రామాయణం వివరిస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో క్రిష్ణగిరి మండలం మన్నెగుంట గ్రామంలోని శ్రీ సుంకుల పరమేశ్వరి దేవస్థానం నందు ధార్మిక కార్యక్రమాలను మంగళవారం వారు ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. మొదటిరోజు స్వాత్మానందస్వామి ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ధార్మిక ప్రవచకులు డాక్టర్ యం మధుసూధనా చార్యులు, చిందుకూరి నడిపి వెంకటేశ్వర్లు,సి.రాముడు, కూరాకుల రాముడు, చిన్న హనుమంతు,పూల వెంకటేశ్వర్లు, పెద్దకురువ బజారి, కె. వెంకటేశ్వర్లు,పూజారి బోయ చంద్రన్న, లక్ష్మీదేవి, సి. రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# "డ్యూటీ మీట్లో మెరిసిన కానిస్టేబుల్ అశోక్... సీపీ చేతుల మీదుగా ఘన సత్కారం!"

- ప్రత్యేకంగా అశోక్ను అభినందించిన బాలానగర్ జోన్ డీసీపీ రితి రాజ్



**కూకట్పల్లి బాలానగర్** లో ఇటీవల నిర్వహించిన సైబరాబాద్ పోలీస్ డ్యూటీ మీట్లో బాలానగర్ పోలీస్ స్టేషన్కు చెందిన కానిస్టేబుల్ అశోక్ అద్భుత ప్రతిభ కనబరిచి మూడో స్థానం సాధించారు. వివిధ విభాగాల్లో తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ విశేష గుర్తింపు పొందారు.మంగళవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ డా. రమేష్ రెడ్డి అశోక్ను ప్రత్యేకంగా అభినందించి నగదు పురస్కారం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన ప్రతిభను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో క్రైమ్ డీసీపీ ముత్యం రెడ్డి, సీటీసీ ఏసీపీ గంగారాం తదితర అధికారులు పాల్గొన్నారు. అనంతరం బాలానగర్ సీఐ నర్సింహా రాజుతో కలిసి కానిస్టేబుల్ అశోక్, బాలానగర్ జోన్ డీసీపీ రితి రాజ్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీపీ అశోక్కు నగదు పురస్కారం అందజేసి అభినందించారు. ఈ సంద ర్భంగా డీసీపీ మాట్లాడుతూ పోలీసులు మారుతున్న కాలా నికి అనుగుణంగా తమ వృత్తి నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో క్రమ శిక్షణ, అంకితభావం ఉండాలన్నారు. నేర పరిశోధనలో ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి గౌరవించడం ద్వారా ఇతర సిబ్బందిలో కూడా ఉత్సాహం పెరుగుతుందని పేర్కొన్నారు.

# బిజెపి జోనల్ ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా గుగులోతు హుస్సేన్ నాయక్





**హనుమకొండ :** భారతీయ జనతా పార్టీ గోపాలపురం జోనల్ ఎస్టి మోర్చా అధ్యక్షుడిగా హనుమకొండ 56వ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీకి చెందిన గుగులోత్ హుస్సేన్ నాయక్ నియమితులయ్యారు. బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్ ఆదేశం మేరకు బిజెపి గోపాలపురం జోనల్ అధ్యక్షుడు బండి హరీష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పప్పుల రమేష్ మంగళవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యాలయ కార్యదర్శి అలుగునూరి కృష్ణంరాజు, బిజెపి గోపాల్పూర్ జోనల్ కార్యదర్శి బొద్దిరెడ్డి సురేందర్ రెడ్డి, జోనల్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బత్తుల నాగరాజు, ప్రధాన కార్యదర్శి సతీష్, జిల్లా నాయకులు ఆరే రోహిత్ రెడ్డి

విలేకరులు కావలేను



తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
జన సంఘర్షణ దిన పత్రికలో పనిచేయుటకు
జిల్లాల వ్యాప్తంగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గల
వారికి ఆర్.సి. ఇంచార్జీలు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు అసాక్తి, ఉత్సహం కలిగిన యువతి,
యువకులు కావలేను. సీనియర్‌లకు ప్రధాన్యత ఇవ్వబడును

వివరాలకు సంప్రదించండి 63050 26524

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co